THE ANDHRA PATRIKA MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్‌పోస్టేజి రూ 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1

ఆంధ్రపత్రిక

శ్రీ మద్భగవద్గీత
(గ్రంథకర్త)
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38 సంచిక 142 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO గురువారం 23-8-1951 వెల 1 అణా, హోల్ 0-1-2

అందరికీ స్థూల ఏకీభావం కుదిరితే భాషారాష్ట్ర స్థాపన సాధ్యం

పర్షియా మానె సమస్యపై స్టోక్స్ కొత్త ప్రతిపాదన

సమాధానానికి 24 గంటల వ్యవధి: ఆమోదించకపోతే 'తిరుగు ప్రయాణమేనని' ప్రకటన

టెహరాన్, ఆగస్టు 21 మానె తగాదా పరిష్కారానికి తాను ప్రతిపాదించిన కొత్త ప్రణాళికను పర్షియా అంగీకరించడానికి బ్రిటిష్ మంత్రి రిఛర్డ్ స్టోక్స్ ఈ రోజున 24 గంటల వ్యవధి ఇచ్చారు దానిని పర్షియా అంగీకరించకపోతే "బ్రిటన్‌కు తిరిగి వెళ్ళగల"నని ఆయన ప్రకటించారు

మొదట ప్రతిపాదించిన అష్టసూత్ర ప్రణాళికను ఉపసంహరించి, దానికి ప్రత్యామ్నాయంగా ఏకసూత్ర ప్రణాళికను కొత్తగా పర్షియాకు అందచేసినట్లు స్టోక్స్ పత్రికా విలేకరులతో చెప్పారు అబదాన్‌లోని బ్రిటిష్ పనివారందరు ఒక బ్రిటిష్ మేనేజరు అధికారం క్రింద పనిచేస్తారనీ, ఆ మేనేజరు పర్షియా ప్రభుత్వ అధికారం క్రింద ఉంటాడనీ బ్రిటిష్ మంత్రి ప్రతిపాదించారు.

అష్టసూత్ర ప్రణాళిక ఉపసంహరణపై బ్రిటిషు రాయబార కార్యాలయం చేసిన ప్రకటనలో ఇలా ఉన్నది "బ్రిటిష్ పనివారు ఇకముందుకూడా మామూలు పరిక్రమలో పనిచేసే విషయంలో విరక్తమైన ఏర్పాట్లు చేయడానికి కూడా పర్షియా ప్రభుత్వం అంగీకరించదని స్టోక్స్ విశ్వసిస్తున్నారు."

అనంతరం పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ స్టోక్స్ ఇలా వివరించారు -"ఈ కొత్త ప్రతిపాదనను పర్షియా అంగీకరించకపోతే బ్రిటిషు తిరిగి వెళ్ళడం కన్నా కాస్త గత్యంతరంలేదు పర్షియా ప్రధాని డాక్టర్ మొసాదిక్ నిన్న ఈ కొత్త ప్రణాళిక అంగీకరించారు కాని, ఈ రోజు దాన్ని అంగీకరించలేనని చెబుతున్నారు పర్షియాలో సమాధానపడి, న్యాయమైన అవరణ సౌధ్యము అయిన ఏర్పాటు చేసుకోవడానికి నేను ప్రయత్నించాను ఆ ప్రయత్నాలు విఫలం కావడం కాస్త విచారకరంగా ఉన్నది అయినా, పర్షియా ప్రభుత్వం రేపు ఉదయం 9-30 గంటలకిలోగా నా ప్రతిపాదనను పునః పరిశీలించి, పర్షియా క్షేమం దృష్ట్యా దానిని అంగీకరిస్తుందని ఆశిస్తున్నాను

బ్రిటిష్ పనివారు ఒక బ్రిటిషు సాంకేతిక సంస్థ అధికారం క్రింద పనిచేయాలని నేను మొదట ప్రతిపాదించాను కాని, తర్వాత ఆంగ్లో - ఇరానియన్ మిశ్రమ సంస్థను మరొక రూపంలో నిలిపి ఉంచడం జరుగుతుందని అధికారి పిస్తూ పర్షియా దానిని విరాకరించినది

"నా కొత్త ప్రతిపాదనను డాక్టర్ మొసాదిక్ లేదు అంగీకరిస్తే తరిమ్మా అంశాలపై తిరిగి చర్చ ప్రారంభించవలసి వస్తుంది అయితే ఆ చర్చలకు ప్రాంతపరిగా ఎట్టి నూతన బలం చేకూరి ఇప్పుడు చెప్పలేను

"పర్షియా ప్రభుత్వం అసంబద్ధమైన కుతర్కులు విధిస్తే అబదాన్‌లో పని చేయడానికి బ్రిటిషు పనివారు అంగీకరించరని ఖండితంగా చెప్పగలను వారికన్న నిపుణులైన పనివారు ప్రపంచంలో లేరు వారిని తొలగిస్తే మామూలు ఉత్పత్తి పరిపాలనా నిలిచి పోతుంది"

బ్రిటిష్ మంత్రి స్టోక్స్ రేపు మొహాన్ ముందే లండనుకు బయలుదేరవచ్చునని ఇక్కడి అభిజ్ఞ వర్గాలవారు చెబుతున్నారు

స్టోక్స్ తన గోష్ఠిలో డాక్టర్ మొసాదిక్‌ను రెండవ పర్యాయం కలుసుకున్నారు వారి సంభాషణలలో ఎవరెల్ హారిమన్ కూడా పాల్గొన్నారు. ఉభయ పక్షాలవారికి సమాధానం కుదర్చడానికి ప్రయత్నిస్తున్న హారిమన్ ఈ సమావేశానంతరం పర్షియా రాజును కలుసుకున్నారు

నేటి ఉదయం జరిగిన సమావేశం తరువాత మొసాదిక్ సహాయోద్యోగి హుస్సేన్ ఫాతెమీ ఇలా ప్రకటించారు "బ్రిటిష్ పనివారి విషయమే ఉభయ పక్షాలవారి ముఖ్య ప్రధాన వివాద కారణంగా ఉన్నది బ్రిటిషు ప్రతిపాదనలను డాక్టర్ మొసాదిక్

(3-వ పేజీ చూడుడు)

ప్రాంతీయ భాషల్లో పత్రాల రిజిస్ట్రేషన్

—(o)—

హైదరాబాద్ ప్రభుత్వ అనుమతి

హైదరాబాదు, ఆగస్టు 21: ఇకమీదట సంస్థానంలో యావత్తు పత్రికలూ పత్రికా పేజీలూ ప్రాంతీయభాషల్లో రిజిస్ట్రేషను చేయడానికి హైదరాబాదు ప్రభుత్వం నిశ్చయించినట్లు నేడు అధికారికంగా తెలియవచ్చింది.

రిజిస్ట్రేషను కావలసిన పత్రికలన్నీ తప్పనిసరిగా ఉర్దూలో ప్రాయించవలసిన నిర్బంధం ఇంతవరకూ వుండేది

పార్లమెంటులో విరామ తీర్మానంపై ప్రధాని నెహ్రూ వివరణ

ఆంధ్రరాష్ట్రం విషయంలో కొంత ఏకీభావం వున్నదని అంగీకారం: పెద్దల నిరాహార దీక్ష పట్ల నిరసన

న్యూఢిల్లీ, ఆగస్టు 22 'భాషారాష్ట్ర నిర్మాణ విషయంలో ఉభయపక్షాలమధ్యా అనేక విషయాలపైన స్థూలమైన ఒప్పందం కుదిరివున్నట్లయితే, అట్టి భాషారాష్ట్ర నిర్మాణానికి భారతప్రభుత్వం సరిహద్దు నిర్ణయ సంఘ నియామకం ద్వారా తగిన చర్యలు తీసుకోడానికి తప్పక ఉపక్రమిస్తుంది, అని ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటులో ఎన్ జి రంగా గారి విరామ తీర్మానంపై ప్రసంగిస్తూ చెప్పారు

ఆంధ్రరాష్ట్రం విషయంలో ఇట్టి ఏకీభావం కొంతవున్నదని నెహ్రూ అంగీకరించారు

భాషారాష్ట్ర స్థాపనకై ప్రముఖులైనవారే ఈ విధంగా నిరశనదీక్షలకు పూనుకోవడం ఉపయుక్తమైన పద్ధతికాదని నెహ్రూ నిరసించారు

పత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సమర్థమైన వ్యవహార చర్యలను తీసుకోవలసి పోయినందుకు స్వామి సీతారాం గారును, బులుసు పాపయ్యశాస్త్రి గారును చేరి మొత్తము 18 మంది సుప్రసిద్ధ ఆంధ్ర కాంగ్రెసు ప్రముఖులు ఆమరణ నిరశనదీక్ష ప్రారంభించిన విషయంపై జరూరుగా చర్చించడం అవసరమని ఒకవిరామతీర్మానాన్ని యస్ జి రంగాగారు నేడు భారత పార్లమెంటులో ప్రతిపాదించవలసి అనుమతి కోరారు ఈ సందర్భములో ప్రధానమంత్రి పండిత నెహ్రూ ప్రభుత్వ సంకల్ప ధోరణిని వివరిస్తూ ప్రసంగించారు. "భాషారాష్ట్ర నిర్మాణ విషయంలో ఆ వ్యవహారంతో సంబంధించిన వివిధ పక్షాలవారికి ముఖ్యమూలంగా ఏకాభిప్రాయం కుదిరి వున్నట్లయితే అట్టి ప్రజాభిప్రాయాన్ని పెంపొందించడానికి సాధ్యమైన, అవసరమైన ప్రతిపత్తిగల వ్యవహార చర్యను ప్రభుత్వము సంతోషపూర్వకముగా అనుసరించదగినదు ఈ భాషారాష్ట్ర నిర్మాణ విషయము యీ పార్లమెంటు అత్యంత శ్రద్ధా భక్తులతో గమనించవలసిన విషయమే కాని, మిగిలినపథ వ్యవహార చర్యలను చేపట్టి, ఈ విషయానికి విరామ తీర్మానము కొరకటి ప్రతిపాదించి అతి జరూరుగా చర్చించవలసిన అగత్యమేమియులేదు ఇటువంటి వ్యవహార విషయములలో సుప్రసిద్ధులైన ప్రజాసాయకులు నిరశన దీక్షలకు పూనుకోవడం తగదు అందువలన మేము చాలా ఆగ్రహం పడుతున్నాము భాషారాష్ట్ర నిర్మాణ విషయములో

(2-వ పేజీ చూడుడు)

స్వామి సీతారాం ప్రాయోపవేశం

ముఖ్య మంత్రివద్దకు రాయబారం

మద్రాసు, ఆగస్టు 22 శ్రీ ఆమంచర్ల చలపతిరావుగారు నేడుమద్రాసు ముఖ్యమంత్రి పూసపాటి కుమార స్వామిరాజాగారిని చూచి, ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము సందర్భాన ప్రాయోపవేశదీక్ష పూనిన స్వామి సీతారాంగారిని వారి దీక్షను విరమింపగల వాగ్దానం చేసి దర్యాప్తీసుకోవలసిందిగా కోరారు

ముఖ్యమంత్రిని పత్రికాప్రతినిధులు కలుసుకొనగా "శ్రీ చలపతి రావు గారు తమ తీర్మానము మా కా రసీ, మద్రాసు ప్రభుత్వం కూడా ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని సూచి ఏర్పడిన విభేధాల మధ్యవర్తి నియామకం వల్లనే పరిష్కరింపబడగలదనీ ఇందుకు సంబంధించిన కాగితాలన్నీ వారి దగ్గర ఉన్నవనీ తాము చెప్పామనీ అన్నారు. స్వామిజీని దీక్షను విరమింప వలసిందిగా ముఖ్యమంత్రి కూడ వ్రాయగలరని తెలుస్తోంది పరిహద్దు సంఘ నియామకాన్ని గూడా ముఖ్యమంత్రి కుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది

కాంగ్రెస్‌లో వినూత్న దృక్పథం కల్గించడమే నా అభిమతం

కాశ్మీరు వ్యవహారంలో సిరియా జోక్యం

మాస్కో, ఆగస్టు 21 సిరియా లోని ప్రజాప్రతినిధుల సభలోని 24 మంది సిరియను ప్రముఖుల భారత ప్రధాని పండిత జవహరిలాల్ నెహ్రూ గారికి యీ క్రింది రీతిగా తంతివార్తను పంపారు:

పాకిస్తానుకు భారతదేశానికి మధ్య కాశ్మీరును సభ్యరాజ్యము కావాడు నిమిత్తమున్నూ, ప్రపంచ శాంతిని కాపాడు నిమిత్తమున్నూ కాశ్మీరునుంచి భారత ప్రభుత్వ దళాలను తొలగించవలెనని కోరుచున్నాము పాకిస్తానుయొక్క సంకల్పోద్యమములను సమర్థిస్తూ వీరు పాకిస్తాను ప్రధానమంత్రియగు లియాకతలీఖాను గారికి కూడా తంతివార్తను పంపిరి

ఈ రెండు తంతివార్తల పత్రాలను భద్రకాశుండలి అధ్యక్షునకు పంపిరి కాశ్మీరు సమస్యను సౌమ్యంగా పరిష్కరించుటకై భద్రకాశుండలి నికరమైన వ్యవహారచర్యను జరుపవలెనని భద్రకాశుండలి అధ్యక్షుని కోరారు

జాతీయ సంస్థ ప్రజలకు క్రమంగా దూరమౌతున్నదని నెహ్రూ

కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా కారణాల వివరణ: పార్టీ సభ్యుల ఏకగ్రీవ విశ్వాస ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 21: కాంగ్రెస్‌లో ప్రస్తుతం ఏర్పడిన సంకట పరిస్థితినిగురించి ప్రధాని నెహ్రూ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో 90 నిముషాలపాటు ఇచ్చిన ఒక ఉపన్యాసంలో వివరించడమేకాక, తాను ఎందువల్ల కాంగ్రెస్ కార్యవర్గ సభ్యత్వానికీ, ఎన్నికల సంఘ సభ్యత్వానికీ రాజీనామా ఇచ్చింది విశదీకరించారు

కాంగ్రెస్‌లో సమైక్యభావాన్ని సాధించడానికి తాను చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనవని నెహ్రూ ఈ ఉపన్యాసంలో ఆమోదించారు. తానుచేసిన ఈ ప్రయత్నంపట్ల శ్రద్ధను వహించని వాళ్లుగాని, తన ఈ ప్రయత్నం జయప్రదం కావాలని ఆశించనివాళ్లుగాని కాంగ్రెస్‌లో చాలామంది వున్నట్లు ఆయన పేర్కొన్నారు రాజీనామాను తాను ఇదివరకే ఇవ్వనందుకు నెహ్రూ విచారపడ్డారు ప్రధాని దీర్ఘోపన్యాసాన్ని విన్నతర్వాత పార్టీ సభ్యులు నెహ్రూపై తమ విశ్వాసాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు

"అధికారాలను ఏ పరిస్థితిని ఎదుర్కొంటున్నామో, ఆ పరిస్థితిని సర్దుబాటుచేసే విషయమై నా పలుకుబడి తగ్గిపోయి, నామాట చెల్లుబాటుకాని స్థితిగూడా వచ్చినట్లు ఒకభావం నా మనస్సులో మెదులుతున్నది నన్ను ఏ విషయంలో నమ్మి, నామీద ఆశలు పెట్టుకున్నారో, ఆ విషయంలో నేను ఎందుకు చేతకాని వాణ్ణైపోతున్నా నన్న భావంగూడా నాలో పొడచూపుతున్నది అందువల్లనే ఈ పరిస్థితంతా చక్కబాటు చేద్దామనే ఈ రాజీనామా ఇచ్చాను కాయిదా నిర్ణయం పరియైన నిర్ణయంఅన్న విశ్వాసం నాకున్నంత ఇంకా కొంచెం ముందేఇట్టి నిర్ణయానికి ఎందుకు రాలేక పోయినానా అనే నేను ఇప్పుడు విచారిస్తున్నాను అని ఆయనఅన్నారు

కాంగ్రెస్ కార్యవర్గాన్ని పునర్నిర్మించ వలసిందని తాను కోరివున్నట్లు ప్రచారంలోకి వచ్చిన వార్తలను నెహ్రూ ఈ ఉపన్యాసంలో ధృవపరిచారు అయితే ఇట్టి పునర్నిర్మాణంవల్ల కలిగే ఫలితం ఎట్టిది, ఎంతది అన్నది ఇప్పుడు ముఖ్యంకాదు కాంగ్రెస్‌నుగూర్చి ప్రజలలో ఒక రకమైన భావంవుంది కాంగ్రెస్ కాలాన్ని అనుసరించి పోయే వ్యవస్థ తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లన్నరకం వ్యవస్థకాదు అన్నభావం ప్రజలలో వుంది అందుకు అనుగుణంగా ప్రవర్తించడం నుంచిదని అట్టిమార్పునకు నేను చేతనుగాని అది సాగికాలేదు

కాంగ్రెస్ కార్యవర్గాన్ని పునర్నిర్మించడం అంటే ఒక పథ్యుణ్ణి తీసివేయడం, మరో కొత్తపథ్యుణ్ణి అందులో చేర్చడం అని నా భావంకాదు అట్టి మార్పువల్ల దేశంలో కాంగ్రెస్ పట్ల మానసికమైన ఒక విమర్శన పరిణామభావంపుట్టుకరావాలి ఒకకొత్త ఉద్యోగం, ఒకకొత్త వ్యక్తిత్వం, ఒకకొత్త భావావేశం కల్గేటట్లు ఈ మార్పు పరిణమించాలి కొంతకాలంగా కాంగ్రెస్‌ను ఒక కొత్త పథంలో నడపాలని, కొత్త భావాలకు దానిలో తావుకల్పించాలని, ఒక విశిష్టదృక్పథాన్ని దానిలో కల్పిద్దామని ప్రయత్నంచేస్తూవచ్చాను ఈప్రయత్నంలో కొంతవరకు నేను ముందుకుపోగల్గాను గాని, రానురాను ఇందులో విఫలుణ్ణి అవుతున్నానేమో, నేను ఆశిస్తున్న అత్యంశ తీరులకు అందకుండా పోతోందని ఒకభావం నాలో కల్గింది

అసలు నాకిక్ కాంగ్రెస్ నాటి నుంచి కాంగ్రెస్‌లో విరుద్ధవర్గాలు విరుద్ధ భావాలు ప్రబలుతున్నట్లు నాకు గోచరించడం ప్రారంభించింది దేశంలోనూడా వర్గాలు, అట్టి భావాలు, అంతకుముందునుంచి అతిరించి వున్నట్లే తోచింది నాకిక్ కాంగ్రెస్‌లో కాంగ్రెస్ నిర్వేదిత పాన్ని నిరసిస్తూ నేను అనేక తీర్మానాలు తెచ్చాను అవిఅన్ని అకాలంగ బడిపోయాయి

అయితే, నాటిని ఏ విధంగా అమలు జరపవలసివుందో, ఆ విధంగా అవి అమలు జరపబడ లేదుఅన్న భావం నూడా నాలో ప్రబలంకాకుండా పోయింది. పైగా అందుకు విరుద్ధమైన ప్రయత్నాలు ప్రారంభం అయినట్లుగూడా నేను అనుకోవలసి వచ్చింది కరిస్థితిని చక్కబరచే విషయంలో నేను చేతకాని వాడినై పోతున్నట్లు నూడా నాకు అనిపిస్తూ వచ్చింది. నా ప్రయత్నాలను కొందన్న నా కర్థవుతు లేదు. అయితే ఆ కొందరకు పోవడంలో ఉన్నాను లేదు అసలు కొందరు తమ ప్రయత్నాలను శాంతరు చేయకపోయినా నేను కొంతమంది అవి సఫలం కావు విధంగా పనిచేశారు అయితే ఈ పని చేయడంలో నా ప్రయత్నాన్ని బలపరుస్తున్నట్లు మాత్రం పైకి వ్యవహరిస్తూవచ్చారు. మనలో ఛాలామంది మి, ప్రభుత్వ కార్యకలాపాలలోను, పార్లమెంటరీ వ్యవహారాలలోను విముఖులై వుండిపోవడంవల్ల కాంగ్రెస్ వ్యవహారాలలో ఎక్కువశ్రద్ధ వహించడం ప్రాధ్యాన్యకాకపోయింది పోతే అసలు కాంగ్రెస్ వ్యవహారాలలో పెద్దపెద్ద విషయాలలో తప్పకుండా ప్రతి చిన్న విషయంలోనూ కల్పించుకోవడం నా అభిమతంకాదు అభిమతంకాదని వూరుకుంటేనూ లాభం లేదు పూర్వం సర్దార్ వల్లభాయి పటేల్ వుండేవాడు ఆయన కాంగ్రెస్ వ్యవహారాలన్నింటిని చూస్తూ వుండేవాడు అప్పుడు నాకు పెద్ద బాధరబందీ ఏమీ లేకపోయి నా, అప్పుడునూడా కాంగ్రెస్‌లో ఏదో లోపంగా వున్నట్లే నాకు అనిపిస్తూ వుండేది దేశంమీదగూడా ఆ లోపభావంయొక్క నీడలు కన్పిస్తూవున్నట్లు తోచేది ఈ విషయమై నేను నా సహచరులలో సంప్రదించి నూడా వున్నాను కాంగ్రెస్‌అంటే దేశంలో విరక్తిభావం ఏదో అప్పటినుంచీ ప్రజలకూ కలుగుతున్నది పరిస్థితులు మనకు అందకుండా జారిపోతున్నాయి ఏదో ఒక కదిలికమాత్రం కన్పిస్తున్నదిగాని, అది సత్యమైన మార్గంలో మాత్రం వున్నట్లు నాకు తోచడంలేదు.

కాంగ్రెస్‌లో అంతరంగికంగా కలహాలు ఎక్కువైనాయి బాహ్యంగా బలీయత వ్యాపించింది కాంగ్రెసు, ప్రజలు ఒకరికి ఒకరు దూరం అయిపోతున్నట్లు మానవస్సులో మెదలడం మొదలుపెట్టింది నాలో నేనే ఏదో కుదుపుల్లు పడుతున్నట్లు తోచింది నేను ఒంటరివాడినై పోతున్నట్లు ఒక భావం నాకు కల్గింది కాంగ్రెస్‌నుండి ఎవరో వెళ్ళారు, కాంగ్రెసులో ఎవరూ చేరారు ఈభావాలు నాకు పట్టపు అట్టి దృష్టి నాకు అసలు లేకపోయినా లేదు అయితే కాంగ్రెస్‌లో ఉద్భవించిన ఈ అసైక్యతలో

(2 వ పేజీ చూడుడు)

'అధికారాలను స్పష్టంగా నిర్వచించకపోతే ఘర్షణ తప్పదు'

పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ సమావేశ నిర్ణయంపై ఉభయవర్గాల వ్యాఖ్యానాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 21: కాంగ్రెసు అధ్యక్షునియొక్క, కాంగ్రెసు కార్యవర్గంయొక్క అధికారాలు కచ్చితంగా నిర్వచించబడనిదే కాంగ్రెసు సంస్థకు పార్లమెంటరీ పక్షానికీ ఎడతెగకుండా ఘర్షణ వుంటూనే వుంటుందని, నేటి సాయంకాలం కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశం ముగిసిన తరువాత అనేకమంది సభ్యులు అభిప్రాయం వెలిబుచ్చారు లోగడ కాంగ్రెసు అధ్యక్షులుగా వున్న ఆచార్య కృపలానీ, ప్రభుత్వ దృక్పథం కలియక పోవటంవల్ల అధ్యక్షపదవికి రాజీనామా యిచ్చవలసివచ్చింది అయితే పట్టాభి సీతారామయ్యగారు పరిస్థితులను సంపూర్ణగా అవగాహన చేసుకొని తివమాలే చెల్లవలెనని పట్టుబట్టకుండా చాకచక్యంతో ప్రవర్తించి, యిటువంటి చిక్కులు రాకుండా చూసుకొన్నారు అని వారు అన్నారు

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పండిట్ నెహ్రూయే కాంగ్రెసు అధ్యక్ష పదవిని కూడా తీసుకోవలసివస్తే నేడు పార్టీ సమావేశంలో కనీసం ముగ్గురు పథ్యులైనా కోరివున్నట్లు తెలుస్తున్నది ప్రభుత్వవిధానాలను నిర్దేశించి, అమలు పరిచే కార్యక్రమాన్ని కాంగ్రెసు పార్లమెంటరీ పక్షం నిర్వహించాలనీ, ఒక్క ఎన్నికల కాలంలో మినహా, మిగిలిన కాలంలో కాంగ్రెసు సంస్థ కేవలం నిర్మాణాత్మకమైన కృషి చేయవలసి వస్తుందనీ వారు అంటున్నారు నెహ్రూ మాండిక్ సభ్యుడు ఏర్పడిన ప్రస్తుత వివాదాన్ని లాలీ వర్గాలలో అనేకమంది గాంధీ సుభాష్‌బోస్ వివాదంతో పోలుస్తున్నారు ఇందులో కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన సుభాష్‌బోస్, జాతీయ, కాంగ్రెసుకు ఏకైక నాయకుడైన గాంధీజీకి తలవొగ్గవలసి వచ్చింది పండిట్ నెహ్రూపై విశ్వాసం పునరుద్ఘాటించవలసిన అవసరం వాస్తవానికి లేకపోయినప్పటికీ, తీర్మానం ఏ విధంగా నైతికంగా తప్పిడి తీసుకొని రాగలదని లాలీవర్గాలు అభిప్రాయపడినాయి

టాండన్‌కు పన్నిహితంగా ఉన్న వర్గాలవారు తాము నెహ్రూ ఉపన్యాసాన్ని మార్చిందలేక పోతున్నామని అన్నారు. నెహ్రూ నాయకత్వంపై విశ్వాసం ప్రకటిస్తూ తీర్మానం చేయవలసిన అవసరం ఎప్పుడూ కలగలేదు కాని నెహ్రూ ఉపన్యాసానంతరం కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఆయనపై విశ్వాసాన్ని తెలియజేస్తూ తీర్మానం చేసిన కారణంగా ఆయనతో కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీకి సంఘర్షణం ఏర్పడినట్లు ఉన్నట్లు వ్యక్తమైనది అంటే పార్లమెంటరీపార్టీ యిటువంటి తీర్మానం చేయటం సమంజసమా కాదా అన్నది చర్చనీయాంశం అని యీ వర్గాలు అన్నాయి కచ్చే ఎన్నికలలో కాంగ్రెసు గెలుపొందుటకు నెహ్రూ నాయకత్వం అవసరమని యీ వర్గాలవారు అంగీకరించారు అయితే నెహ్రూ టాండన్‌లకు సమాధానం కుదరకపోయినా కచ్చే ఎన్నికలలో నెహ్రూ కాంగ్రెసు సంస్థకు విజయం చేకూర్చి పెట్టగలడు

కాని, వివిధ వర్గాలవారికి పొందికగా లేనిపక్షంలో నెహ్రూ నాయకత్వం ఉన్నప్పటికీ ముందు ముందు కాంగ్రెసు తన బలంకోల్పోవలసివస్తుందనీ కృపలానీ కిద్వాయ్‌లు కాంగ్రెసు నుండి నిష్క్రమించి నప్పటికన్నా, ఎక్కువ తీవ్రమైనవిభేదాలు, చీలికలు కాంగ్రెసు సంస్థలో యిప్పుడు కాకపోయినాయకుడైనా తప్పక ఏర్పడగలవు అని యీవర్గాలవారు అంటున్నారు పండిట్ నెహ్రూయే కాంగ్రెస్ అధ్యక్ష పదవిని కూడ తీసుకొన్నట్లయితే అది నియంతృత్వమే కాగలదని యీ వర్గాలవారు అన్నారు కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి, పార్లమెంటరీ కోరుసకు కేంద్ర రాష్ట్ర శాసన సభలలోని కాంగ్రెసు పక్షాలపై సంపూర్ణాధికారం ఉండవలెనంటూ, అది లేకపోయినట్లయితే ఏదైనా ఒకచోట కాంగ్రెసు పక్షం తప్పుదారిన పోయి నప్పుడు దానిని మందలించే టందుకు ఎవరూ ఉండరు ఈ సందర్భంలో వారు, పంజాబు శాసనసభ కాంగ్రెసు పార్టీకి కాంగ్రెసు హైకమాండ్ ఇచ్చిన ఆజ్ఞలన్నిని పేర్కొన్నారు

పోతే దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామిక పద్ధతులపై ప్రభుత్వాలు నడుపుతున్నంత వరకు నియంతృత్వ భయమేమీ లేదు ప్రభుత్వాన్ని ఎవరైనా నుందలించ దలచినా, తొలగించ దలచిన అది ప్రజలవల్లనే కావలసివస్తుందని వారు అన్నారు

కాంగ్రెసు కార్యవర్గాన్ని పునర్నిర్మించడం మినహాగా టాండన్‌కు యిప్పుడు వేరుమార్గం లేదని నేటి రాత్రి మోహన్‌లాల్ పత్రికా (యు పి) అన్నారు లేకపోతే ఆయన కాంగ్రెసు అధ్యక్ష పదవికి రాజీనామా యివ్వవలసి వస్తుందన్నారు కాంగ్రెసు అధ్యక్ష పదవికి అధికారము గౌరవము లేవు కాబట్టి అది అసలు ఉండకూడదనటానికి పక్షపాతవాదులు కాంగ్రెసుపార్టీ అధిపతి కార్యవర్గాన్ని

(3-వ పేజీ చూడుడు)

ప్రభుత్వోద్యోగుల అవినీతి నిర్మూలనకు ప్రభుత్వ కృషి

శీఘ్ర చర్యలకై ఉపాయం ఆలోచిస్తున్నట్లు పార్లమెంటులో హోంశాఖమంత్రి ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 22 నేడు ఇండియా పార్లమెంటులో ఆర్ కే సిద్ధ్వా గారడిగిన ప్రశ్నకు సమాధానంగా ఇండియా ప్రభుత్వ హోం శాఖమంత్రి పి. రాజగోపాలాచారిగారు యిలా అన్నారు

ప్రభుత్వోద్యోగుల అవినీతి వర్తనమును అంతమొందింపడమును నిర్మూలించుటకై త్వరితగతిని వ్యవహార చర్యలు జరుగుటకొక సాధనోపాయమును ఆలోచిస్తున్నాము బిహార్ చీఫ్ మంత్రిగారి అధ్యక్షతన కొందరు పార్లమెంటు సభ్యులతో కూడిన కమిటీ ఒకటి ఏర్పడి యీ విషయమై పరిశీలిస్తోంది. ఈ కమిటీ నివేదిక యింకా సమర్పింపబడలేదు ఈ సంవత్సరం లో జరిగిన మొదటి ఆరు మాసాలలో 845 అంతకొండితనం కేసులు నెమ్మదులు పోలీసు పరియాళ్లులోకి వచ్చాయి

ఈ కేసులలో ప్రభుత్వ ఉద్యోగులు గాని సేవకులుగాని 1,738 మంది చేరియున్నారు వీరిలో 457 మంది డిస్మిస్ చేయబడెను 66 కేసులలో శిక్షలు విధింపబడెను 76 కేసులలో నిందితులు విడుదల అయినారు. ఇంకా 292 కేసులు విచారణలో ఉన్నాయి 28 మంది తగారైన కారణం చేత యింకా విచారణకాకుండా ఉన్నాయి 251 మంది డిపార్టుమెంటు అధికారుల ద్వారా చర్యలు గైకొనబడెను 46 మందిపై డిపార్టుమెంటు అధికారులు శిక్ష విధించారు 42 మందిని క్షమించి విడిచిపెట్టారు. డిపార్టుమెంటు చర్య 168 మంది మీద ఇంకా జరుగుతోంది ఒక్క నిరపరాధిని అన్యాయంగా శిక్షించడం కంటె 99 మంది అపరాధులను వదలిపెట్టినా తప్పులేదు అనే పద్ధతిమీద క్రిమినల్ కోర్టులో విచారణ చేస్తారు కాని అనుమానం అనేది యేర్పడిన వుద్యోగిని అధికారంలో వుండకమన్నా అనే పద్ధతి మీద డిపార్టుమెంటు అధికారుల వ్యవహారిస్తారు క్రిమినల్ కోర్టులో విచారణ జరిగినంతకాలం ఒక్కొక్కప్పుడు డిపార్టుమెంటు అధికారుల విచారణ కూడా జరుగుతూ ఉండెనలదు సమర్పమెంటు అధికారుల విషయములో కొన్ని ప్రత్యేక గౌరవమర్యాదలను పాటించవలసివుంటుంది అందువల్ల డిపార్టుమెంటు అధికార విచారణ నిరాటంకంగా జరుగుతూ వుంటుంది.

బ్రిటన్‌లో ద్రవ్యోల్బణ ప్రమాదం

ట్రేడ్ యూనియన్ నాయకుల సూచనలు

లండన్, ఆగస్టు 20 ప్రభుత్వపు రాయుధ కార్యక్రమం మూలంగా ఏర్పడగల ద్రవ్యోల్బణ ప్రమాదాన్ని పరిహరించడం సాధ్యమే అయినా, అందువల్ల పొదుపుచేకము, పారిశ్రామికము అయిన బహురకములైన ఒత్తిడులకు గురికావలసివస్తుంది అని బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు

బిగించి నపిడికిలే పాకిస్తాన్ ఆటంబాంబుటి

కాశ్మీర్ సమస్యపట్ల సమితి ఔదాసీన్యాన్ని నిరసిస్తూ ప్రధాని లియాకతలీఖాన్ ప్రసంగం

లాహోర్, ఆగస్టు 21: కాశ్మీరు సమస్య విషయంలో ఐక్యరాజ్యసమితి ఔదాసీన్యం వహించినదని పాకిస్తాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్ ఆరోపణ చేశారు "ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధమే సంభవిస్తే దానికి ఇండియా, భద్రతా మండలి, సమితి సభ్య దేశాలు బాధ్యత వహించవలసి వస్తుంది" అని కూడా ఆయన హెచ్చరించారు.

నేటి రాత్రి ఇక్కడ జరిగినబహిరంగ సభలో ప్రసంగిస్తూ లియాకత్ ఇలా చెప్పారు - "పాకిస్తాన్ తన ధర్మం నిర్వర్తించినది ఇక ఈ ఉభయ దేశాల మధ్య శాంతి రక్షించవలసిన బాధ్యత బహుళరాజ్య సమితిపై ఉన్నది పాకిస్తాన్ యుద్ధాన్ని కోరడం లేదు అయినా యుద్ధం సంభవిస్తే పోరాడడానికి వెనుదీయదు పాకిస్తాన్ అశ్వాసనానికి, దురాక్రమణకు తలవొగ్గదు మనం శిక్షణలను నిర్మించుకోవడం తగదు అందువలన మేము చాలా ఆగ్రహం పడుతున్నాము భాషారాష్ట్ర నిర్మాణ విషయములో

(2-వ పేజీ చూడుడు)

మంగా కూతమూర్తి మూర్తి దేశాన్ని రక్షించు కొనగలము

"నేను ప్రతిపాదించిన పంచసూత్ర ప్రణాళికను ఇండియా అంగీకరిస్తే ఈ ఉభయ దేశాల మధ్య సంబంధాలు చక్కబడగలవు భారత ప్రధాని న్యాయంగా రీతిపై రాయబారాలు జరపడానికి ఇంకా అవకాశం ఉన్నది"

పంజాబ్‌లో అయిదురోజుల పాటు పర్యటించి లియాకత్ అలీ ఇక్కడికి వచ్చారు బహిరంగ సభలో ఆయన తిరిగి తన "విగించిన పిడికిలి" ప్రదర్శించి, అదే పాకిస్తాన్ శత్రువులను పరిమార్చే "ఆటంబాంబు" అని చెప్పారు కాశ్మీరు సమస్య అపరిష్కృతంగా ఉన్నంతకాలం ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య స్నేహసంబంధాలు నెలకొనదనని ఆయన హెచ్చరించారు.

కావలెను

రెడ్డి సంఘములో విద్యావతి యొక్క పదవ, B S C, M B B S కలుపకు కావలెను వివరములకు : బాక్సు నెం, 5/1541 C/o ఆంధ్ర పత్రిక, మద్రాసు 1

వీరామృతం

30 రోజులలో నపాయి 40 రోజులలో నపాయి మేహం, 60 రోజులలో నపాయి కుష్ఠు నిర్మూలనమొనర్చును రోజు రోజుకు గంట గంటకు గుణం గ్యారంటీ. 20 రోజులకు 3 మందులకు 6-0-0 మాత్రం అలిశా మెడికల్ స్టోర్సు, రాజమండ్రి

టెండరు నోటీసు

ఏలూరు మునిసిపాలిటీ, ఏలూరు

మెకన్యురీవేపర్ ల్యాంపులు, లిక్విడ్ క్లోరైడ్ సప్లయి చేయుటకు సీలుచేసిన టెండర్లు 31—8—51 తేదీ సాయంత్రము 4 గంటలవరకు ఏలూరు మునిసిపాలిటీ కమీషనరుగారిచే తీసుకొనబడును మునిసిపల్ ప్రైజరీలో ఒక్కొక అంబుటమకు రు 1/- చెల్లించి, టెండరు ఫారములు యితర వివరములు పొందవచ్చును

మిగిలిన వివరములకు ఏలూరు మునిసిపల్ యింజనీరుకు వ్రాసి తెలిసికొనవచ్చును

ఎన్ సుబ్బారావు,
17-8-51 కమీషనరు

ప్రకటన

ఇందుమూలకముగా సకలమైన వారికి తెలియచేయునది ఏమనగా, నాపల్ల మోసపిధముగా వర్సరావుపేటలోనా గన్నవరం గ్రామ కాపు రస్తుతు కాళహస్తి వీరయ్య 26-6-51 తేదీ గల రిజిస్టరు జనరల్ పవర్ ఆఫ్ అటర్నీ పొందియున్నాడు సదరు పవర్ ఆఫ్ అటర్నీ రద్దు పరచినట్లు సదరు వీరయ్యగారికి లాయరు నోటీసు ద్వారా తెలియపర్చుటయే గాక 6-8-51 తేదిన రిజిస్టరు రద్దు దస్తావేజును వ్రాయించి రిజిస్టరు చేసియున్నాను నా పయి గల కార్పొరేషనుతో సదరు వీరయ్య దస్తావేజులు పుట్టించుచున్నట్లు తెలియుచున్నది అట్టి దస్తావేజులు నన్ను బద్ధపర్చు కనుక నాపయి ఎట్టి వ్యవహారములు యితరులు జరిపినను వారు వృధావ్యయ ప్రయాసలకు లోనగుటయేగాక నాపల్ల జరుపబడు సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని యిందు మూలకముగా ఖచితముగా పకటమైనవారు తెలుసుకొనేది

నలమోతు యల్లమందయ్య,
6-8-51 కుకాం కొత్తపేట
దైవాలరావుపాలెం పోస్టు, బయ్యంగోలు

మద్రాసు గవర్నమెంటు ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

మాచ్‌ఖండ్ హైడ్రో-ఎలెక్ట్రిక్ స్కీం

రెండు ఇన్‌స్పెక్షన్ బంగళాలు

లను - ఒకటి ఓమకుండలై కాంపు వద్దను మరియొకటి మాచ్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీం జాలాపుట్ డాం కాంపువద్దను నిర్మించుటకు సీలు చేసిన టెండర్లు 29—9—1951 తేదీ సాయంత్రము 3 గంటలవరకు యీ ఆఫీసుకు చేరులాగున తిరుచ నంతకము కాయదే కోరబడుచున్నవి

తిరుచ నంతకముదారు ఆఫీసులోను, కాన్తేరు ఆర్ ఎస్ దాబా గార్డెన్సు, మూసరీం టెండింగ్ యింజనీరు, టి ఎల్ సీ (కార్టు) ఆఫీసులోను ఒరిస్సా, కోరాపుట్, సి డబ్ల్యు డి, ఎగ్జిక్యూటివు యింజనీరు ఆఫీసులోను టెండరు పెట్టుకు రు 5-1-8 లున్ను మొత్తముల షెడ్యూలుకు రు 2-0-6 అన్ను చెల్లించి పొందవచ్చును

3 డిపార్టుమెంటల్ భారములో గడువు తేదీ లోపల దాఖలు చేయని టెండర్లు అంగీకరింపబడవు ఏ టెండరును గాని అన్ని టెండర్లను గాని ఎట్టి కారణములను తెలుపకయే నిరాకరించుటకు సూపరింటెండింగ్ యింజనీరుకు హక్కు కలదు

సూపరింటెండింగ్ యింజనీరు
మాచ్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీం,
మాచ్‌ఖండ్ పోస్టు, కోరాపుట్ జిల్లా,
ఒరిస్సా
Telegrams : DUDUMENGER.

మత్తేభలేహ్యం తు 40కి రు 16

తోహ్రత్రయదిందూరము తు 1కి 7-8 0 యీ రెండూ కలిపి తు 2కి 8 0 శ్యాం పేటు తు 10 కి రు 6 2 0 పవామేహములకు వీర్యవృద్ధికి యిది పవామేహములు, శుక్లప్రమేహములు కుసుమ రోగములు ఋతుశూలలు కుష్ఠురోగములు అతిమూత్రములు మొదలగు సకలరోగములు పోగొట్టి ఏనుగ బలి మిచ్చును మందులు కేటలాగు ఉచితము

శ్రీ రామామృత ఆయుర్వేద ఫార్మసీ కవిరాజ పెమ్మాడ సత్యనారాయణరావు జగన్నాథపురం - కాకినాడ

ఘనసారచందిని

ఎరువు తెలుపు, పసిమి, చురుకుగల శ్రీలు సుమధుర్యాదులు అందించును నీసా 2/4 అనుపానమునకు పండినవి అత్తరు నీసా రు 1/ పోస్టేజి ప్రత్యేకం వి కి వి అండ్ కంపెనీ, ఆయుర్వేద పరిశోధనశాల పెరిదేవి (నెల్లూరు జిల్లా)

గంటల పంచాంగం

ఖర సం॥ శ్రావణ బ॥ పక్షమి
1951 సం॥ ఆగస్టు 28 గురువారం
బ॥ పక్షమి రా 2-59ధం పా 6-57వర్జ్యం లేదు
బ॥ అష్టమి ఆగస్టు 24 శుక్రవారం
శు॥ అష్టమి రా 4-49 కృ రా 9-15
వర్జ్యం ప 8-6 ల 9-51 కు

ఆంధ్రపత్రిక

ఒడబడుచు మొదటిరించిన నవనవ ఉత్సాహముతో తన గురుతరమగు గతి తార్కుంకు కనుపేయుటకునై పరాయణము పరమధర్మపరమముం కెంన్ (మహాభారతము)

ఖర సం॥ శ్రావణ బ॥ పక్షమి
గురువారం

నెహ్రూ వివరణ

కాంగ్రెస్ సంఘాలను, కాంగ్రెస్ ప్రభుత్వాలను వేరువేరు సంస్థలుగా పరిగణించడం ప్రజా సామాన్యానికి సాధ్యం కావడంలేదు కనుకనే అధికారంలో ఉన్న కాంగ్రెస్‌వాదుల చర్యల ఫలితాలను సామాన్య కాంగ్రెస్ వాదులుకూడా అనుభవించాల్సి వస్తున్నది తిండి, బట్ట సమస్యలను ప్రభుత్వం పరిష్కరించలేక పోయినా, దొంగవ్యాపారాన్ని అరికట్టలేక పోయినా ప్రజలు కాంగ్రెస్‌నే నిందిస్తున్నారు అధికార దుర్వినియోగంవల్ల ఏర్పడుతున్న విపరీత పరిస్థితులకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ వారితోబాటు ప్రభుత్వంతో ఏ సంబంధమూ లేని కాంగ్రెస్ సంఘాలుకూడా బాధ్యత వహించాల్సి వస్తున్నది ప్రభుత్వ విధానాలతో, అధికారుల దైనందిన చర్యలతో తమకు ఏ సంబంధమూ లేదని కాంగ్రెస్ సంఘాలను నిర్వహిస్తున్నవారు ఎంతచెప్పుకున్నా ప్రజలు అన్నింటికీ కాంగ్రెస్‌ను నిందించడం మానుకోలేదు పైగ కాంగ్రెస్ సంఘాలు, ఈ విధంగా ప్రభుత్వ విధానాల నిర్ణయంలో తమకు బాధ్యత లేదని చెప్పుకోవడంవల్ల, తమ మీద తప్పులేకుండా చేసుకోవాలనీ తామూ ప్రజాసామాన్యంతోచేరి ప్రభుత్వ విధానాలను విమర్శించడంవల్ల కాంగ్రెస్‌ను బలహీనం చేసిన వారైనారు కాంగ్రెస్ వాదులలో స్పర్థలను కల్పించినవారైనారు కాంగ్రెస్ సంస్థలో నేడేర్పడిన అసాధారణ పరిస్థితికి ఇలాంటి ప్రయత్నాలే కారణం అలాంటి ప్రయత్నాలను చేయడంతప్పా, ఒప్పా అన్నది వేరే విషయం కాని సంప్రదాయం, నిబంధనలు ఈ విధంగా ఉన్నంతకాలం ఈ ప్రయత్నాలు సత్ఫలితాల నివ్వవు అని అంగీకరించక తప్పదు

కనుక ఆ నిబంధనలను, సంప్రదాయాలను మార్చడానికి ప్రయత్నించడం ప్రయోజనకరంగాని, ప్రస్తుత పరిస్థితులనుంచి బయట పడేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు రాజీనామా ఇవ్వడంగానీ, కాంగ్రెస్ కార్యవర్గ పునర్నిర్మాణంగానీ ఉపయోగపడదు పండిట్ నెహ్రూ దేశానికి ఎంత అవసరమో, దేశానికి కాంగ్రెస్ అవసరమైనంత వరకూ, కాంగ్రెస్‌కూ నెహ్రూ అంత అవసరమే నెహ్రూను త్రోసిరాజని కాంగ్రెస్‌ను యథాప్రకారం నడపగలమని ఎవరైనా భావిస్తే అది కేవలం ఆత్మవంచనే అవుతుంది

కాంగ్రెస్‌లో తన మాట చెల్లుబడి కావడంలేదనీ, అందువల్ల తాను ఈ రాజీనామాల నిచ్చి తన మాట చెల్లుబడి అయ్యేటట్లుగా కాంగ్రెస్‌కార్యవర్గం పునర్నిర్మాణాన్ని, కాంగ్రెస్ దృక్పథంలో మార్పును సాధిద్దామని ప్రధాన మంత్రి భావించినట్లు వారి ప్రకటనవల్ల స్పష్టమౌతున్నది అలాగే తమ మాట ప్రభుత్వంలో చెల్లుబడి కావడం లేదని కాంగ్రెస్ అధ్యక్షులు భావించితే వారు ప్రభుత్వ కార్యవర్గం విడివిడిగా ఉండాలా? పునర్నిర్మాణానికి ప్రయత్నించడం కాస్త వ్యవధినీ కాజీనామా సందర్భంలో ఏర్పడిన ఈ సమస్యను అప్పుడే పరిష్కరించి ఉంటే పరిస్థితి ఇలా వచ్చేదిగాదు

పండిట్ నెహ్రూ కాంగ్రెస్‌లోనూ, దేశంలోనూ తనకు గల స్థానాన్ని గురించి, అందువల్ల తనపై బడిన బాధ్యతలను గురించి చెప్పిన విషయాలను ఎవ్వరూ కాదనరు కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉంటున్న పురుషోత్తమదాస్ టాండన్‌గారు కూడా నెహ్రూను వదులుకొని కాంగ్రెస్‌ను నడుపుతా మనుకోవడంలేదు అధ్యక్షుపదవికి రాజీనామా నివ్వడానికి వారూ సిద్ధంగానే ఉన్నారు కాని టాండన్‌గారు కాంగ్రెస్ అధ్యక్షుడుకూ, నెహ్రూ అధిష్ఠానవర్గసభ్యత్వానికీ రాజీనామాలు ఇవ్వడం వల్ల ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారంకాదు టాండన్, ఆయన బృందం కాంగ్రెస్ అధిష్ఠానవర్గంనుండి వైదొలగడం వల్ల ప్రస్తుతానికి ఈ అవాంతర స్థితి తొలగిపోవచ్చుగాని, అసలు సమస్య పరిష్కారం కాదు

అందుకు కాంగ్రెస్‌వాదుల మనస్తత్వమైనా మారాలి, లేదు కాంగ్రెస్ నిబంధనావళి అయినా మారాలి కాంగ్రెస్ వాదుల మనస్తత్వం మారే సూచనలు కన్పించడంలేదు రాష్ట్రకాంగ్రెస్ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వంపై అధికారం వహించి ప్రచ్ఛన్నంగా పరిపాలనను సాగించాలని ప్రయత్నించడంవల్ల పరిస్థితులు ఎంత ప్రమాదకరంగా పరిణమిస్తవో క్రిందటి మూడేళ్ళ ఆంధ్ర రాజకీయాలను పరిశీలిస్తే స్పష్టమౌతుంది కాంగ్రెస్ సంఘాలు చేసే ఈ ప్రయత్నాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రతిఘటించడంతో కాంగ్రెస్ సంఘాల్లో ఉన్నవారు ప్రభుత్వాల్ని స్వాధీనం చేసుకోవాలని, ప్రభుత్వంలో ఉన్నవారు రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలను స్వాధీనం చేసుకోవాలనీ ప్రయత్నించడం జరుగుతున్నది ఇంతవరకూ రాష్ట్రాల్లో ఉంటున్న ఈ సంఘర్షణ ఇప్పుడు కేంద్రానికి వ్యాపించింది

ఈ సంఘర్షణను తొలగించడానికి, నివారించడానికి ప్రధానమంత్రే కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉండాలని కొందరు సూచిస్తున్నారు ఆ ప్రకారమైతే రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రులు కావలసివస్తుంది అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలకూ, కాంగ్రెస్ సంఘాలకూ భేదంలేకుండా పోవడమేగాక రెండూ ఒక్కటే అవుతవి

ఇట్టి మార్పు దేశానికీ, కాంగ్రెస్‌కూ ఎంతవరకు మంచిది అన్నదే ప్రస్తుతం పరిష్కారం కావలసిన సమస్య నెహ్రూ రాజీనామావల్ల ఏర్పడిన సమస్య కూడా ఇదే నెహ్రూ విశ్వాసంగల కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుందా? అయితే ఆ పరిష్కారం ఎన్నాళ్లు నిలుస్తుంది?

అన్ని దేశాల్లోనూ పార్టీ ప్రభుత్వాలే పరిపాలన చేస్తున్నవి అయితే రష్యాలో కమ్యూనిస్టుపార్టీ, సోవియట్ ప్రభుత్వం ఉన్నట్లు కాంగ్రెసూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలా? లేక బ్రిటన్‌లో మాదిరి కార్మిక ప్రభుత్వం, కార్మికపక్ష కార్యవర్గం విడివిడిగా ఉండాలా?

'స్వామీ సీతారాం నిరసనవ్రతం విరమించాలి'

ఆంధ్ర మహాసభ అధ్యక్షుని ప్రకటన

గుంటూరు, ఆగస్టు 31 : ఆంధ్ర మహాసభ అధ్యక్షుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు ఇలా ప్రకటిస్తున్నారు

"స్వామీ సీతారాంగారు యీ 15 నుంచి నిరసన వ్రతం ఆరంభించటం ఆందోళన కరంగా వుంది వారికి భారత రాజ్యాంగ అధ్యక్షులకీ ఏలాటి వుత్తరాలు వడిచాయో నాకు తెలియదు పత్రికల్లో ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం కృషి చేస్తున్న వారిలో స్వామీ జీ అయిదా సంప్రదించి యీ వ్రతాన్ని పూనలేదు కాబట్టి స్వామీజీ చేస్తున్నది తప్పు, ఒప్పు, అవసరమూ, అదనవసరమూ అని నిర్ణయించే స్థితిలో నేను లేను ఏమైనా ఆయన తీసుకొన్న నిర్ణయం చాలా ప్రమాదకరమైనదని మాత్రం చెప్పక తప్పదు ఒక పెంపను ఎన్నికలు ముంచుకు వస్తున్న యీసమయంలో స్వామీజీ యితర వర్గాలవారితో కూడా సంప్రదించి వుంటే బాగుండేది అనతి కాలంలో ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి భారత ప్రభుత్వం వ్యతిరేకంగా లేదనే ప్రకటన చేయించగలిగే వారు కొంతకూరు లోగా సమైక్య భాషా రాష్ట్ర ప్రతినిధులు చేస్తున్న పని కూడా సరిగ్గా అదే, ఢిల్లీలో యిటీవల కాంగ్రెసు కార్యవర్గంవారు చేసిన తీర్మాన పాఠాంశంకూడా అదే నెహ్రూగారు తిరిగివచ్చు స్వామీజీ పూనిన త్వరలో యీ దీక్షనుగురించి త్వరలో నే ప్రకటించి పరిహారాలు సంఘాన్ని నియమించ గలరని నాకు గట్టి నమ్మకం వున్నది అయినప్పటికీ స్వామీ సీతారాం పెట్టిన అల్టిమేటం 3 గడువులోగా మాత్రం ఆంధ్రరాష్ట్ర విభజనం జరుగక పోవచ్చు కాబట్టి సీతారాంగారు వ్యక్తిగతంగా పంపిన జాబులకు రాజేంద్రప్రసాద్ ప్రభృతులు ఎంతో ఆసంతృప్తికరంగా సమాధానాలయిచ్చివున్నప్పటికీఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవాలి ఆయన నిరసన వ్రతం ఆరంభించినదాకా బయలు దేరిన సంచలనం కారణంగా ఆయన తన వ్రతాన్ని, తన పద్ధతిలో నుల్లా ఆందోళనను సురికొంతో వ్యవధి తీసి సంతరం ఆరంభించే మరతుపైనా విరమించవచ్చు ఈలోగా స్వామీజీపట్ల ఆంధ్రరాష్ట్ర సమస్యపట్ల సానుభూతి కలవారు భారత ప్రభుత్వం రాష్ట్ర విభజనకు వెంటనే తగు చర్యలు తీసుకొనేటట్లు చేయాలి

"సర్వోదయ సాధనలను గూర్చి స్వామి సీతారాంగారికుగల అంచనాలను నేను ప్రశ్నించను కానీ, సత్యాగ్రహ ఆయుధాన్ని పృష్ఠించిన మహాత్ముడే, ఎంతటి ఆందోళకర సమస్యలు వుద్భవించినా అంతి శెలికగా ప్రాయోపవేశాలకు ఒడిగట్టలేదన్న విషయం స్వామీజీకి తెలిసివుండాలి మహాత్ముడు తనపై తనకే నైతిక విజయం సిద్ధించినదనితో చినప్పుడు నిరసన వ్రతాలను అల్పవ్యవధిలోనే విరమించే వారు స్వామీజీలో గల అంతర్జ్యోతి వారికి కర్తవ్యాన్ని బోధిస్తుందనీ తద్వారా ఆంధ్రులు మరొక అసహ్యకరమైన సమస్యకు ఎదుర్కొనలసిన పరిస్థితి తొలగిపోతుందనీ నేను ఆశిస్తున్నాను"

రాజీనామా కారణాలు

నెహ్రూ వివరణ

(1 వ పేజీ తరువాయి)

భారం మూలంగా, ప్రజలకు కాంగ్రెస్ యొక్క ఔన్నత్యాన్ని విడమరిచి చెప్పడం కష్టం అయిపోతున్నది ప్రజల ఆదరాభిమానాలను చూరగొనడం కష్టం అయిపోతున్నది ఇదే నాకు పట్టినబాధ అదీకాక కాంగ్రెసు పూర్వం ఎంతో ధీరోదాత్తంగా వ్యవహరిస్తూ వుండేది ఉన్నతాదర్శాలను గూర్చి మాట్లాడుతూ వుండేది ఇప్పుడు ఆ ఆదర్శవాదం కాంగ్రెసులో పల్లరిపోయింది దానితో పాటు దాని ఉత్సాహం, ప్రాభవం సన్నగిల్లి పోయినాయి ఇంతోనియం ఏమిటంటే, కాంగ్రెస్ చెప్పేది ఒకటి చేసేది ఒకటి అన్నభావం ఒకటి ప్రజల్లో ప్రబలింది కాంగ్రెసు పిడివాదపరుల సంఘం కావలని నా ఉద్దేశం ఎన్నడూకాదు కాని దానికి ఒక దృష్టి, కొంత సమాధానం, కొన్ని మార్పులకు లోనుగావడం, ఇవి అవసరం అయినా కాంగ్రెస్ రెండు రకాలుగా మాట్లాడ్డం మంచిది ఎన్నడూకాదు రెండురకాలుగా వ్యవహరించడం ఎన్నడూ ఉచితంకాదు ముఖ్యంగా ముఖ్యవిషయాల విషయంలో అట్టి రెండు వాక్కులతనం ఎంతమాత్రం తగదు

ఇవన్నీ ఆలోచించే అమ్మాదా బాదుగారి కార్యవర్గాన్ని పునర్నిర్మించవలసిందిగా నేనుకోరివున్నాను నామాట ఎవ్వరూ వినలేదు. అప్పటి నుంచి ఈ మార్పును గూర్చిన అవసరం నాకు మరీ గోచరించడం ప్రారంభించింది కాంగ్రెస్‌ను బాగుచేయాలంటే, కార్యవర్గ పునర్నిర్మాణం ఒక్కటే మార్గమని నా కనిపించింది అయినా ప్రజలుమాత్రం ఈ నా తీర్మానాలు, ఈనా ప్రయత్నాలు అన్నీ నాలోవున్న వ్యవహారాలకింద జమకట్టారు నాటిని వ్యవహారాలండి, మరేమన్నా అనండి, జేనానికిమాత్రం అవి అయువుపట్టులవంటివి అంగువల్ల అట్టి విషయాలపట్ల తేలికచూపు పనికాదు అందువల్లనే నేను రాజీనామా ఇచ్చి, ఒక విధమాన్ని కల్గించి, కాంగ్రెస్‌ను మంచిదారిలోకి తీసుకువద్దామని ప్రయత్నించాను ఇది సత్యమైన దన్న నమ్మకం నాకు వుంది నేను చేతికానివాడిపై మార్పుంటే దేశం పాడైపోతుందని నాకు తెలుసు నాకు దేశంలో కొంత ప్రాచుర్యం వుంది దేశంలో చాలామంది నేను చెప్పినట్లు వినేవాళ్లు వున్నారు అట్లాగే వారు తెలిసేనేమో వింటుంఅంటూవుంది ఈ ప్రామాణ్యానికి నా ప్రధానిత్వానికి ఏమీ సంబంధంలేదు కనుక నామీద పెద్ద బాధ్యతలేవుంది ఆ బాధ్యతలను వదులుకొని హాయిగా, ఏకాంతంగా వుంటే ఎంతో హాయిగా వుంటుందని అనిపిస్తూ వుంటుంది కాని నా పెంపకం, నా చరిత్ర, నా ఉత్సాహం నా పదవి అట్టి పనికి పూనుకోడానికి వీల్లేనట్టివిగా వున్నాయి భాధ్యతలను వద్దని పారిపోవడం నా పని కాదు ప్రజలకు నాలో విశ్వాసం వుంది ఆ విశ్వాసాన్ని కాదని నేను ఈ బాధ్యతలను పరిహరించుకో చూడటం లేదు మాడను ఇకనే నాంధిం చేదల్లా ఒక్కటే ప్రజలపట్ల కాంగ్రెస్ కొత్త ఉద్యమాన్ని అనుసరించాలి కాంగ్రెస్‌లో ఏదోకొత్త దనం వచ్చింది అనుకు నేటట్లుగా ఈ ప్రయత్నం కొనసాగాలి ఇందులో రాజీలు, సర్దుబాట్లు నాకు పనికిరావు మెజారిటీ, మైనారిటీల ప్రశ్న లేదు అది అసలు నా మార్గమే కాదు కాంగ్రెస్‌లో నా జీవితం అంతిటిలోను ఇట్టిముగా తత్వింతో నేను ఎప్పుడు పనిచేయలేదు

అందువల్ల కాంగ్రెస్ ఇప్పుడు తాను మనసా, వాచా, కర్మణా చేయదలచుకున్న దేమో స్పష్టంగా ప్రకటించాలి తాను ఏ మార్గాన్ని అనుసరించ దలచు కొన్నది, ఏ ఆదర్శాలకోసం నిలబడుతున్నదీ, స్పష్టంగా, అనుమానానికి అంటూ తావులేకుండా ప్రకటించాలి ఈ ప్రకటనతోపాటు తాను చేటికి వ్యతిరేకమా వాటిని గూడా అంత విస్పష్టంగానూ ప్రకటించ వలసివుంది

దేశంలో కాంగ్రెస్సే ఇంకా బలిష్ఠమైన సంస్థగా వుంది దేశంయొక్క భవిష్యత్తును దిద్ద డంలో అది ఇంకా మంచి పాత్రను నిర్వహించగల శక్తుకల్గిందిగా వుంది కాంగ్రెసు యొక్క లక్ష్యం, ఇంకా పూర్తిగా నెరవేరలేదు అందుకు కాంగ్రెస్సే ఇంకా పూనుకొని పనిచేయగలదన్న నమ్మకం నాకు వుంది అయితే ఇప్పుడు అది దాన్ని ఒక రకమైన కార్యాచరణ విధానం, ఆశయాలనికి సంబంధించిన దే దాన్ని పట్టుకు బాధిస్తున్నాయి అది కాంగ్రెసుకు ఎంతమాత్రం మంచిదికాదు దేశంలో వున్న లక్షలాది ప్రజలమాటి, వారియొక్క మేలు కూలను పాటించి, మనం ఆశయాలం లోంచి బయటపడాలి ఆపట్టిన తుప్పును తడిలిక్కుకోవాలి అందువల్ల ఎన్ని కష్టాలను పడకలనిపిచ్చినా, మనం సిద్ధపడితీరాలి ఇప్పుడు నా యీ రాజీనామా అందుకు తోడుపడగలదనే ఆశిస్తున్నాను కాంగ్రెసులో ప్రవేశించిన ఔదాసీన్యం, కాంగ్రెసులో వున్న మూకతత్వం, కాంగ్రెసులో అప్పటా ఇప్పటా వున్న కూటాలు అన్నీ నా రాజీనామాకు కల్ల ఏర్పడిన ఉద్భ్రాంత విభ్రమంవల్ల తొలగిపోతే కాంగ్రెసుకు దేశానికీ మేలు జరుగుతుంది

నెహ్రూ నాయకత్వంపై సంపూర్ణ విశ్వాసం

న్యూఢిల్లీ, ఆగస్టు 31 : జనరల్ సెక్రటరీ నెహ్రూ నాయకత్వంలో కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నేడు సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది

ఈ తీర్మానాన్ని పార్టీ ఆమోదించకముందు నెహ్రూతాను కాంగ్రెస్ కార్యవర్గానికి ఎలక్షను బోర్డుకు ఎందుకు రాజీనామా నిచ్చింది వివరించారు

శ్రీ టి ఏ రామలింగం చెట్టియార్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు శ్రీమతి దుర్గాబాయి, శ్రీ శంకరరావు దేవు, ఇంకా ఇతరులు బలపరిచారు పండిత జవహర్‌లాల్ నెహ్రూ చెప్పిన దంతా విని, పార్టీ ఆయన నాయకత్వంలో విశ్వాసాన్ని ప్రకటిస్తున్నది అని ఆ తీర్మానంలో వుంది

ఈ నాటి పార్టీ సమావేశానికి 234 మంది పక్షులు హాజరైనారు అసలు పార్టీబలం 279.

'సీతారాం నిరసనవ్రతం విరమించాలి'

(1 వ పేజీ తరువాయి)

ఆంధ్ర మహాసభ అధ్యక్షుని ప్రకటన

గుంటూరు, ఆగస్టు 31 : ఆంధ్ర మహాసభ అధ్యక్షుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు ఇలా ప్రకటిస్తున్నారు

"స్వామీ సీతారాంగారు యీ 15 నుంచి నిరసన వ్రతం ఆరంభించటం ఆందోళన కరంగా వుంది వారికి భారత రాజ్యాంగ అధ్యక్షులకీ ఏలాటి వుత్తరాలు వడిచాయో నాకు తెలియదు పత్రికల్లో ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం కృషి చేస్తున్న వారిలో స్వామీ జీ అయిదా సంప్రదించి యీ వ్రతాన్ని పూనలేదు కాబట్టి స్వామీజీ చేస్తున్నది తప్పు, ఒప్పు, అవసరమూ, అదనవసరమూ అని నిర్ణయించే స్థితిలో నేను లేను ఏమైనా ఆయన తీసుకొన్న నిర్ణయం చాలా ప్రమాదకరమైనదని మాత్రం చెప్పక తప్పదు ఒక పెంపను ఎన్నికలు ముంచుకు వస్తున్న యీసమయంలో స్వామీజీ యితర వర్గాలవారితో కూడా సంప్రదించి వుంటే బాగుండేది అనతి కాలంలో ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి భారత ప్రభుత్వం వ్యతిరేకంగా లేదనే ప్రకటన చేయించగలిగే వారు కొంతకూరు లోగా సమైక్య భాషా రాష్ట్ర ప్రతినిధులు చేస్తున్న పని కూడా సరిగ్గా అదే, ఢిల్లీలో యిటీవల కాంగ్రెసు కార్యవర్గంవారు చేసిన తీర్మాన పాఠాంశంకూడా అదే నెహ్రూగారు తిరిగివచ్చు స్వామీజీ పూనిన త్వరలో యీ దీక్షనుగురించి త్వరలోనే ప్రకటించి పరిహారాలు సంఘాన్ని నియమించ గలరని నాకు గట్టి నమ్మకంవున్నది అయినప్పటికీ స్వామీ సీతారాం పెట్టిన అల్టిమేటం 3 గడువులోగా మాత్రం ఆంధ్రరాష్ట్ర విభజనం జరుగక పోవచ్చు కాబట్టి సీతారాంగారు వ్యక్తిగతంగా పంపిన జాబులకు రాజేంద్రప్రసాద్ ప్రభృతులు ఎంతో ఆసంతృప్తికరంగా సమాధానాలయిచ్చివున్నప్పటికీఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవాలి ఆయన నిరసన వ్రతం ఆరంభించినదాకా బయలు దేరిన సంచలనం కారణంగా ఆయన తన వ్రతాన్ని, తన పద్ధతిలో నుల్లా ఆందోళనను సురికొంతో వ్యవధి తీసి సంతరం ఆరంభించే మరతుపైనా విరమించవచ్చు ఈలోగా స్వామీజీపట్ల ఆంధ్రరాష్ట్ర సమస్యపట్ల సానుభూతి కలవారు భారత ప్రభుత్వం రాష్ట్ర విభజనకు వెంటనే తగు చర్యలు తీసుకొనేటట్లు చేయాలి

"సర్వోదయ సాధనలను గూర్చి స్వామి సీతారాంగారికుగల అంచనాలను నేను ప్రశ్నించను కానీ, సత్యాగ్రహ ఆయుధాన్ని పృష్ఠించిన మహాత్ముడే, ఎంతటి ఆందోళకర సమస్యలు వుద్భవించినా అంతి శెలికగా ప్రాయోపవేశాలకు ఒడిగట్టలేదన్న విషయం స్వామీజీకి తెలిసివుండాలి మహాత్ముడు తనపై తనకే నైతిక విజయం సిద్ధించినదనితో చినప్పుడు నిరసన వ్రతాలను అల్పవ్యవధిలోనే విరమించే వారు స్వామీజీలో గల అంతర్జ్యోతి వారికి కర్తవ్యాన్ని బోధిస్తుందనీ తద్వారా ఆంధ్రులు మరొక అసహ్యకరమైన సమస్యకు ఎదుర్కొనలసిన పరిస్థితి తొలగిపోతుందనీ నేను ఆశిస్తున్నాను"

రప్పా విధానాన్ని అనుసరించడం అంటే పార్టీ నియంతృత్వాన్ని తెచ్చిపెట్టకోవడమే

కాంగ్రెస్ అధ్యక్షులూ, ప్రధానమంత్రీ, ముఖ్యమంత్రులూ ఒకటిగానే ఉండాలీఅంటే ఈ పార్టీ నియంతృత్వాన్ని కోరడమే అవుతుంది పాకిస్తాన్ ప్రధానమంత్రే ముస్లిం లీగ్ అధ్యక్షుస్థానాన్ని ఆక్రమించినప్పుడు అందరం విమర్శించాం ఇప్పుడు మనం ఆ పద్ధతిని అనుసరించగలమా?

కాంగ్రెస్ ప్రజలతో నిత్య, ప్రత్యక్ష సంబంధం పెట్టుకోవాలంటే, కాంగ్రెస్ వాదులు తిరిగి ప్రజావిశ్వాసాన్ని పొందాలంటే ఇప్పటి కాంగ్రెస్-ప్రభుత్వ సంబంధాలు మారాలి ప్రభుత్వ చర్యలను గురించి ప్రజలుచేసే విమర్శలకు కాంగ్రెస్ వాదులు సమాధానం చెప్పకలిగి ఉండాలంటే కాంగ్రెస్-ప్రభుత్వం మధ్య సఖ్యత, సామరస్యం ఉండి, ఒకరికి మరొకరు బాధ్యులం అనేభావం ఏర్పడాలి అందుకు బ్రిటిష్‌పార్టీ ప్రభుత్వపద్ధతే ఎక్కువ ప్రయోజనకరంగా కన్పిస్తుంది ఢిల్లీలో జరిగే అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఈ సమస్యనే పరిష్కరించి తిరిగి ఇలాంటి సమస్యలుత్పన్నం గాకుండా చూడాలి

కృష్ణ నీటి పంపిణీ:

ఢిల్లీ నిర్ణయానికి హైదరాబాదు ఆమోదం

హైదరాబాదు, ఆగస్టు 31 కృష్ణా నది నీటిపంపిణీ విషయమై వివిధ ప్రభుత్వాల ప్రతినిధులూ ఇటీవల ఢిల్లీలో సమావేశమై చేసిన నిర్ణయాన్ని హైదరాబాదు ప్రభుత్వం ధృవపరచింది

తిరిగి కటక్ విద్యార్థుల సమ్మె

కటక్, ఆగస్టు 31 కటక్‌లోని కాలేజీల విద్యార్థులు 21 రోజుల అనంతరం తిరిగి నేడు సమ్మెను ప్రారంభించారు

సమ్మెలో ప్రముఖపాత్ర వహిస్తున్నవారికి, విద్యార్థులను కాలేజీలకు పోకుండా బలవంతంగా ఆపుతున్నవారికి, ఇక కాలేజీలలో సీట్లు వుండవని, వారికి పత్రిపత్రల పత్రాలు ఈయబడవని ప్రిన్సిపాలు ప్రకటించారు

కొరియాలో కమ్యూనిస్టుల తీవ్ర ప్రతిఘటన

టోకియో, ఆగస్టు 22 ఉభయ పక్షాల ప్రతినిధి వర్గాలు నియమించిన సలుగురు సభ్యుల ఉపసంఘం తన రోజువారీ సమావేశాలలో సమావేశమై రహస్య సంభాషణలు జరిపినది సమావేశం తిరిగి రేపు జరుగుతుంది

నిన్న వేలకొలది కమ్యూనిస్టు సైనికులు కొరియా తూర్పుతీరంవద్ద పదితి బలాల దాడిని తీవ్రంగా ప్రతిఘటించి పదితి సైనికులను వెనుకకు తిరిమారు

ఆ ప్రాంతంలో ఒక కీలక స్థావరమైన గట్టును కమ్యూనిస్టు సైనికులు నేటి ఉదయం పునరాక్రమించుకుని పదితి సైన్యాలపై ఉవ్వత్తుగా పడ్డారు వారిపై పదితి యుద్ధనౌకలు శతఘ్నులు కాల్పులు జరిపి అసంఖ్యాకమైన కమ్యూనిస్టు సైనికులను హతమార్చినవి పదితి యుద్ధవిమానాలు కమ్యూనిస్టు సైన్యాలపై విరంతి

పురుషులు ప్రేమించు సుగంధముతో

కాష్మీర్ బౌకే

పరిమళద్రవ్యములను వాడుడు



లావణ్యమునకు, శాశ్వతమైన అందమునకూ కాష్మీర్ బౌకే టాల్కం పౌడరును విరివిగా అద్దు కొనుడు శరీరము మీద ఎక్కువగా యున్న తడిని పీల్చును చెమటను, దురదను తొలగించును-దినమంతయు, మీకు చల్లదనమునూ సువాసననూ ఉల్లాసమునూ ఇచ్చును నేడే ఒక కాష్మీర్ బౌకెటాల్కం పౌడరు డబ్బాను యింటికి తీసుకొని పోండు!

కాష్మీర్ బౌకే టాల్కమ్ పౌడరు

కాల్గేట్ 1806 నుంచీ నాణ్యమునకు ప్రసిద్ధిగాంచినది

గోద్రెజ్ ఇనుపపెట్టెలు

అంత క్షేమకరంగావుండ

డానికి కారణమేమిటి?



Godrej

విశ్వసార్థ

గోద్రెజ్

. అనేపేరే నాణ్యమైన ఇనుపపెట్టెలకి గుర్తు. వస్తు నాణ్యతే అత్యంతంగా పెట్టుకొని 60 వంద త్సరాలయినచేసిన నిరంతరకృషి ఫలితంగా లభించింది ఈ పదవి అరి తేర్చిన కొత్త మాదిరీలు, పెట్టె నిర్మాణకళలో కొత్త మెరుగులు అగ్నిచోర భయములందు విశేష రక్షణనమకూర్చుతాయి.

నిరంతర పరిశోధన.

. ఎప్పుడూ అగదు, కొత్తపరుకు, కొత్త నిర్మాణపద్ధతులు ప్రయత్నించుచూ, ఇంకా కొత్తవమూనా ఎప్పటి కప్పుడు పాటిస్తునే వుంటారు

విశేషసౌకర్యాలు...

. చోరుల కభేద్యమైన ఇనుపపెట్టెల ముఖ్యమైన నిర్మాణహంగులు ఏర్పి పేటెంటు చెయ్యడానికి తోడ్పడినవి.

చాలకాలపు అనుభవము...

. వలస విధానపైపుణ్యము పవిత్రమము తోడించి పర్యోత్కృష్టమైన పరకు గ్యారంటీగా తయారవుతుంది

విస్తారమైన ఉత్పత్తి...

వలన ధర తగ్గుతుంది.

గోద్రెజ్ 26" ఇనుపపెట్టె రు 510

త్వరితముగా ఇయ్యబడును.

రిజిస్టరయిన గోద్రెజ్ భద్రతా సామగ్రి, ఇతర లోహపు వాడుకవస్తువులుకూడా

భారతదేశ యంత్రయుగానికి మార్గదర్శకులు

గోద్రెజ్ అండ్ బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కం, లిమిటెడ్.

మద్రాసు: 164 బ్రాడ్వే

హైదరాబాద్: 1239 అబిడ్ రోడ్

బెజవాడ ఎ ఓబులరెడ్డి అండ్ కం గాంధీనగరం

రాజమండ్రి సదరన్ ఏజన్సీస్, మెయిన్ రోడ్

బెంగుళూరు ది కమిషన్ అండ్ జనరల్ ఏజన్సీ, 180 నరసింహరాజరోడ్



మీ టీ పాపులోను మీ ఇంటిలోను

లిప్టన్స్

హిమాలయన్ గోల్డన్ డస్ట్ టీ

ముఖ్యంగా కోరండి



వాణిజ్య పంటలపై పన్ను విధింపుకు ఇది సమయం కాదు

గవర్నరుగారి ప్రసంగంపై అసెంబ్లీలో చర్చ ప్రారంభం: వివిధవర్గాల సభ్యుల విమర్శ

మద్రాసు, ఆగస్టు 22: మద్రాసు గవర్నరుగారిని శాసనసభల సంయుక్త సమావేశంలో ప్రసంగం చేసినందుకు మద్రాసు అసెంబ్లీవారు అభినందిస్తున్నారనీ, తంగస్వామినాడారుగారు తీర్మానాన్ని ప్రతిపాదించారు సవరణలు తెచ్చేవారికి రేపు అవకాశం ఏర్పాటు చేయబడినదని స్పీకరు అన్నారు పి పరమేశ్వరగారు సభ్యులు విమర్శ చేసేటప్పుడు గవర్నరుకు అభినందన అనే సంప్రదాయాన్ని ఎందుకు పాటించవలెనన్నారు ఇంగ్లండులో గూడా ఈ సంప్రదాయం ఉన్నదని స్పీకరు అన్నారు ఇంగ్లండుకు, భారతదేశమునకు సామ్యం లేదనీ, ఇంగ్లండులో భారతదేశంలో పరిస్థితులకు, గాడిదలకు ఓటు ఇవ్వరనీ అన్నారు ఎస్ ఎస్ మదనవారిగారు గౌరవధ్యక్షుడు చెప్పిన "అల్లరి మాటలు" వింటా గర్భితంగా ఉన్నందున కార్యక్రమంనుంచి రద్దుచేయించవలె నన్నారు న్యాయశాస్త్రగారు తాము చిమతక్రింతా మాట్లాడినవాన్ని అవారిగారు అర్థం చేసుకోలేక పోయినందుకు విచారిస్తున్నామనీ, భారతదేశంలో జరిగే ఎన్నికల్లో 'ఏనుగు' 'పర్దాలు' 'వృషభం' మున్నగునిహ్నాలు చూచి ఓటు ఇయ్యమన్నారనీ, ఈ చిహ్నాలను పరిచయడంలో అత్యరాస్యులకన్న నిరక్షరాస్యులపైనే ఎక్కువ అభ్యర్థులు ఆధారపడినట్లు కనిపిస్తోందనీ అన్నారు ఇంగ్లండులోనే గాక కెనడాలో గూడా అభినందన తీర్మాన సంప్రదాయం ఉన్నదనీ, ఇంగ్లండు రాజ్యాంగాన్ని అనుసరించి భారత రాజ్యాంగం తయారు చేయబడినందున ఆ సంప్రదాయాన్ని అనుసరించవలెనని స్పీకరు తెలుపుతూ తంగస్వామి నాడారుగారిని మాట్లాడమన్నారు తంగస్వామి నాడారుగారు భూమి దున్నేవారికి ఇవ్వాలనీ, ఆంధ్రరాష్ట్రం విభజించకూడదని విమర్శించేవారికి సమాధానం ఇవ్వబోగా రేపు సవరణలు ప్రతిపాదించేవారికి స్పీకరు అవకాశం ఇచ్చారనీ, సవరణలు ప్రతిపాదించేవారిని మాట్లాడి విసర్కుండానే, ప్రతిపాదకులు రాళ్లు విసరటాన్ని స్పీకరు అపు చేయించాలనీ, ఇవాళటికి ప్రతిపాదకులు వారికి అభినూన విషయమైన అభినందనలతో ప్రొద్దు పుచ్చవచ్చునని కె నాగేశ్వరరావు గారు సూచించారు స్పీకరు అందుకు అంగీకరించారు తంగస్వామి నాడారుగారు అన్నపస్త్రీలు ప్రజలకు లభించడానికి ప్రభుత్వం కంట్రోళ్లు పెట్టి గొప్ప సేవచేశినదనీ, అవసరమైనలోటుగ్రామాల్లో రేషనింగు రద్దు చేసిందనీ అన్నారు ప్రభుత్వం మద్యనిషేధం అమలుచేసిందనీ, జమీందారీల రద్దుచేసిందనీ, ఒకుభార్యాత్వాన్ని నిషేధించిందనీ, ఎన్నో మేళ్లు ప్రజకు చేసిందనీ అన్నారు అల్పసంఖ్యాకులను అందరికీ ప్రభుత్వం సమభావంతో చూచిందనీ, ఆ ప్రభుత్వ అధిపతులు తిరిగి ఎన్నికలలో మరింత ప్రతిష్ఠతో ఎన్నికై ప్రభుత్వస్థానాలను పునః అలంకరించగలరనీ అన్నారు

కాసు బ్రహ్మానందరెడ్డిగారు తీర్మానాన్ని బలపరుస్తూ ఎన్నికలు సమీపంలో నున్నందున వాణిజ్యపంటల మీద ప్రభుత్వం పన్నుభారం విధించటానికి యిది తగినసమయం కాదన్నారు వాణిజ్యపంటలు జాబితాలో ప్రభుత్వం చేర్చదలచియుండే కొన్ని పదార్థాలు నిజంగా వర్తకంలో లాభం వచ్చేవికావని అందువల్ల కొన్నింటిని తొలగించాలని చెప్పారు రూ 150 కంటే ఎక్కువకస్తు చెల్లించేవారికి కొంతభాగం ముజరా యివ్వాలని సూచించారు శ్రీ పి యం కోశారిగారు ప్రస్తుత ప్రభుత్వం పాలనగోళ్ల నుండి పాలించుచున్నప్పటికీ ప్రజలకు అత్యవసరముగ కావలసిన ఆహారము, గుడ్డల నివాసములకోరకు ఏమాత్రం తీరలేదన్నారు ఆహారవస్త్ర సమస్యలు కాసురాసు మరింత క్లిష్టం అవుతున్నవి. గాని అవి యేమాత్రం పరిష్కారం కాలేదు పన్నుల భారం యిదివరకే ఎక్కువగా నుండగా కొత్త పన్నులభారం విధించడం న్యాయం కాదన్నారు భూమి సంస్కరణ కమిటీవారు చేసిన యితరసిఫారుసులను అమలు పరుచకనే కొత్తపన్నులు మాత్రం చేయకూడదు పనిగా లేదన్నారు

శ్రీచెట్టినాడు రాజాగారు రాష్ట్రములో ఆహారస్థితిని అత్యంత హీనస్థితికి తెచ్చి కేంద్రప్రభుత్వం నుండిగాని బర్మానుండిగాని ఆహార ధాన్యములను తెచ్చుకోటానికి రాష్ట్ర ప్రభుత్వము సరిగా కృషిచేయలేదని విమర్శించారు కేంద్రప్రభుత్వం మదరాసు ప్రభుత్వాన్ని యేమాత్రం లక్ష్యంచేయడం లేదని, అందువల్లనే రాష్ట్రంలో ఆహారస్థితి యింత అధ్వాన్నమై దశకు వచ్చిందని అన్నారు. బంగ్లాలో బియ్యం కావలసినంత ఉంది అక్కడినుండి బియ్యం కొనటానికి యే విధమైన ప్రయత్నం జరుగక పోవడం యేమాత్రం బాగాలేదని ఆక్షేపించారు

ప్లానింగు కమిషను స్కీములు అమలు పరచటానికి యిది అదనుకాదని ఆస్కీములను యిప్పటి ప్రభుత్వం అమలు పరుచవలచి కొత్తపన్నులను తలపెట్టడం పొరపాటు అగునని అన్నారు తీవ్రాభ్యర్థనను ప్రస్తుత ప్రభుత్వం తమతలపై తీసుకోకుండా ఎన్నికల అనంతరం వచ్చే ప్రభుత్వానికి వదలడం మంచిదని చెప్పారు గవర్నరు ప్రసంగంలో ఆహారనీతి, వస్త్రనీతి, నివాసములకొరకు నూలుకొరకు వంటి ప్రధాన సమస్యలు గూర్చి యేమాత్రం ప్రస్తావించే లేకపోవడం గూర్చి ఆశ్చర్యం తెలిపారు

శ్రీ యస్ యస్ మదనవారిగారు గవర్నరు ప్రసంగాన్ని గూర్చి మాట్లాడటం మొదలు పెట్టిన కొద్దిసేపట్లో సభవారు భలహారములకు లేచారు

గవర్నరుగారి ప్రసంగంపై కౌన్సిల్ చర్చ

మదరాసు, ఆగస్టు 22 నేడు లెజిస్లేటివు కవున్సిల్లో గవర్నరుగారు 20 తేదీన కాబినెట్ సభల సమావేశములో చేసిన ప్రసంగంపై చర్చ ప్రారంభమైంది ఉభయసభల సంయుక్త సమావేశంలో ప్రసంగించినందుకు గవర్నరుగారికి కృతజ్ఞతాపూర్వక అభినందనలు తెలుపు తీర్మానమును శ్రీ యస్ రంగారెడ్డిగారు (కడప) ప్రతిపాదించారు

శ్రీ రంగారెడ్డిగారు ప్రసంగిస్తూ కాంగ్రెసు చాలకాలంగా పరిపాలన చేస్తూవున్నా విమర్శకూడా ఎక్కువ అయిందన్నారు ఆహారసమస్య పరిష్కారం కాలేదు అందుకు కేవలం మదరాసు ప్రభుత్వాన్ని నిందించి లాభంలేదు బ్రిటిషువాళ్ల కాలంలో ఇతర జిల్లాలతో సంబంధంవుండే దిగుమతులు వచ్చేవి ఇప్పుడు అవి తగ్గుటయేగాక ప్రకృతికూడా మనకు వ్యతిరేకమైంది అందువలన కేవలం తగించవలసి వచ్చింది కంట్రోళ్ల నిర్వహణలో కొన్ని లోపములున్నా మొత్తం మీద ప్రభుత్వం శ్రద్ధతరంగానే వ్యవహరించిందనే అనాలి పెట్టజిల్లాలకు కూడా బాబుల సబ్సిడీ స్కీముమను వర్తింపజేయాలి గవర్నరుగారు అనేక అభివృద్ధి కార్య క్రమములు గూర్చి ప్రస్తావించారు అమలు జరుపుటకు సిద్ధంగావున్న స్కీములు అనేకం వున్నాయి వానిని అమలుజరుప గోరుచున్నాను కడప జిల్లాలో పెన్నేరుమీద వంతెనను వెంటనే నిర్మించాలి దానికి ప్రాధాన్యం ఇచ్చెదరని ఆశిస్తూవున్నాను విద్యుత్ సంస్థలను వికేంద్రీకరించుకొనమన్నందుకు అభినందిస్తూ వున్నాను అయితే కడపకు అన్యాయం జరిగింది ప్రభుత్వం తీసుకొన్న తరువాతి గూడా విద్యుత్ సప్లయి గ్రామప్రాంతాలకు అభివృద్ధి చేయలేదు విద్యాభివృద్ధికి కాంగ్రెసు ప్రభుత్వం ప్రశంసనీయంగా పనిచేసింది విద్యమీద అయ్యేఖర్చు వృథాకాదని అన్నారు

ఎన్నికలు గురించి మాట్లాడుతూ ఎన్నికల్లో ఆవేశకావేషాలు ఎక్కువ అవుతాయనీ కడప, కర్నూలు జిల్లాలలో పోలీసు బందోబస్తు పెంచటం చాలా అవసరమని హెచ్చరించారు భూమిశిస్తు సంస్కరణల సంఘంవారి నివేదికను చర్చించుటకు అవకాశం ఇస్తారని ఆశిస్తూవున్నాను నేను అ కమిటీసభ్యుడను కనుక ఇప్పుడు విమర్శలకు జవాబు ఇవ్వదలచలేదు అయితే కొత్త పన్నులు అవసరం చేయనున్నారు ఇది పరిఅయిన అదను అవునో కాదో ఆలోచించాలి ఒక్కటిమాత్రం నిజం ఇది ఎన్నికల బాగోతంకాదు కారణం ప్రభుత్వం అట్లా అనుకొనివుంటే ఇప్పుడే పన్నులను సంకల్పించేది కాదని అన్నారు

డా॥ పి వరదరాజులు నాయుడుగారు (సేలం) ప్రసంగిస్తూ అభినందన తీర్మానమును బలపర్చారు బ్రిటిషు వాళ్లు పోతూ పోతూ ఏ పార్టీ జయప్రదంగా పనిచేయుటకు వీలులేకుండా దేశాన్ని వుంచి వెళ్లారు 1947 లో ఇండియాస్థితి 1857 లో వున్నట్లుగానే వుంది లోపాలున్నా మంత్రివర్గం నుంచి ఉద్దేశ్యంతో పనిచేస్తూవున్నదని ఒప్పుకోక తప్పదు ఈ రాష్ట్రంలో పరిపాలన ఇతర రాష్ట్రాలకంటే అన్ని విధాలా బాగావుంది అయితే ఆహార స్థితి చాల క్లిష్టంగావుంది అన్నారు

ప్రతిపక్ష నాయకుడు జనాబ్ ఫరూకీ సాహెబ్ ప్రధాన తీర్మానమునకు సవరణ ప్రతిపాదించి ఈ ప్రభుత్వం మొదటి నుండీ కూడా త్రిప్పుడ్రా పను పడు స్థితిలోనుండి అన్నారు సామాన్యజనంలో స్వతంత్రం వచ్చిందనే భావం కలిగేటట్లుగా ప్రభుత్వం ఒక్కపనీ చేయలేదు కనుక గవర్నరుగారి ప్రసంగం ఆశాభంగం నిస్పృహ కలిగించింది ఆహారదుస్థితి గురించి పిర్తీంచుటకు మాటలు చాలవు అందరూ ఆహారస్థితి బాగాలేదని ఒప్పుకుంటున్నారు కాని శ్రీ ముస్లీ పార్లమెంటులో అందుకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు టయ పకు ఏమి తెలుసు? పరిస్థితులు తెలుసుకొని మాట్లాడాలి ప్రజలలో కొనుగోలు శక్తిపోయిందని గవర్నరు అయినా పడింది.

నెహ్రూ ప్రసంగంపై వివిధవర్గాల వ్యాఖ్యలు

(1 వ పేజీ తరువాయి)

నియమించే అధికారాలేమీ లేకుండా అధ్యక్షుడుగా మాత్రమే ఉండవలెను ఆచార్య కృపలానీ రాజీనామా అంగీకరించే టప్పుడు ఏ ఐ సి సి నిగాని, కాంగ్రెసు కార్యవర్గాన్ని గాని సంప్రదించ వలెనని భావించనని టాండన్, నెహ్రూ రాజీనామాను గురించి ఎ ఐ సి సి లో సంప్రదించుట మొదలుకొని దీనినిబట్టి సంప్రదించుట అనేసూత్రాన్ని టాండన్ ఆమోదించు తున్నారన్నమాట ఆటుపంటప్పుడు నెహ్రూతో సంప్రదించి కార్యవర్గాన్ని పునర్నిర్మించటానికి ఆయనకు అభ్యంతరం ఉండకూడదు

"కాంగ్రెసు బలం ప్రజాబలమే"

పురుషోత్తమదాస్ టాండను ఉద్బోధ

కార్వార్, ఆగస్టు 21 కాంగ్రెసు అధ్యక్షులైన పురుషోత్తమదాస్ టాండనుగారు కార్వారు మ్యునిసిపాలిటీ ఇచ్చిన సన్మానపత్రమునకు ప్రత్యుత్తరమిస్తూ ఇలా అన్నారు "కాంగ్రెసు సంస్థయొక్క బలము కాంగ్రెసు ప్రసిడెంటులో లేదు కాంగ్రెసు కార్యవర్గంలోలేదు కాంగ్రెసు సంస్థయొక్క బలం ప్రజలలో వుంది టాండనుగారు సర్దీ, కుష్టూ, గోకరా, అంగోలా పట్టణములందు బహిరంగ సభలలో ఉపన్యసించి ఇటుపక వచ్చారు ఇవ్వటి సభలో ఉపన్యసిస్తూ టాండనుగారు ఇంకా ఇలా అన్నారు వర్గరహిత సంఘ వ్యవస్థ ఏర్పడాలి అందుకే కాంగ్రెసు కృషి చేస్తోంది మరణసంకములను విధించడంవల్ల ధనిక వర్గములు అంతర్ధానం అవుతాయి నేను భారతీయ ప్రాచ్యవిజ్ఞానం అభిమానించి అనుసరించే వాడను కాని మార్పుపొందుతున్న కాలానికి అనుగుణంగా వ్యవహరించాలి ఎన్నికప్రణాళికలు, గ్రంథాలు చూపించినప్పటికీ, యుక్తాయుక్త విచక్షణకు వ్యతిరేకంగా ప్రవర్తింపజాలము

కార్వారుజిల్లా కాంగ్రెసు కమిటీ వైస్ ప్రెసిడెంటయిన పి యస్ కామతుగారు కార్వారుజిల్లా తిరపున రు 1,001 కానుక సమర్పించి టాండనుగారు బెల్గాంకు, కొల్హాపూరుకు పోవుటకై నేడు కార్వారు నుంచి బయలుదేరి వెళ్లారు

నెహ్రూలేని కాంగ్రెస్ నిరుపయోగం

నెల్లూరు సభలో నీలం సంజీవరెడ్డిగారి అభిభాషణ

నెల్లూరు, ఆగస్టు 20 "కాంగ్రెసులో విభేదాలున్నాయని పలువురు విమర్శింప వూనుకోవచ్చు విభేదాలున్నమాట వాస్తవమే ఎన్ని విభేదాలున్నప్పటికీ దేశాన్ని పురోగమింపచేసే బాధ్యత కాంగ్రెసు, సంస్థ ఒక్కటే నిర్వహించగలదు నెహ్రూలేని కాంగ్రెసు, నెహ్రూలేని భారతదేశాన్ని గము" దేశంలో నిలువజాలవు" అని నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారు అభిభాషించారు "కాంగ్రెసును కూలదోసి అధికారంలోకి రావాలని యీనాడు పాకులాడే రాజకీయ పార్టీకి పరిపాలనలో పూర్వానుభవంలేదు వారాలించివేదజరిగితే దేశంలో అరాజకం తప్పదు" అని హెచ్చరించారు ఆహారసమస్యా పరిష్కారానికి కాంగ్రెసు ప్రభుత్వం శక్తికి మించి కృషిపడుతున్నదని చెప్పి అధికారోత్పత్తి, దేశీయోత్పన్నతులకై ప్రభుత్వం అనులజరుపుతున్న కార్యక్రమాలను వివరించారు స్వదేశీ వస్తువులకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది? ప్రజలకు తిండి, బట్ట, ఇల్లు చూపించలేని ప్రభుత్వం వుండి లేనికి, రేపోరాజ్య స్థాపకులు అనుసరించిన బలిదానమార్గం ఇదా? అభివృద్ధి స్కీములు నిమిత్తం రిజర్వునిధిని వాడుకుంటూరాట పన్నులు తగ్గిస్తారట అప్పుచేస్తారట భరితేమి ప్రభుత్వం దివాళా అవుతుంది పన్నులకు అంతం కలదు ఇప్పటి కేపన్నులు భారంగావున్నాయి కనీసం ఎన్నికల ముందు పాలకు సెలలైనా ప్రజోపకరమైన పనులు చేస్తేనే కాంగ్రెసు కు ఎన్నికల్లో ఆశవుంటుంది ఎన్నికలు జాలకు సెలలువున్నాయి ఓటర్లజాబితాలు, నియోజకవర్గాలు తయారుకాలేదు ఎన్నికలు ఎల్లా జరుపదలచారో తెలియదు అల్పసంఖ్యాకులకు తగు ప్రాతినిధ్యం ఇస్తామన్నారు ఆప్రయత్నం భగ్నంచేయబడింది శ్రీగోపాలరెడ్డిగారు, మంత్రివర్గమును పార్టీనికాదని తుమ్మిరు తగువాయకులతో సంప్రదింపులు ఎందుకు జరపాలి ఇతర ముసిములు లేరా? ముస్లింజాతికి అన్యాయం చేశారు జాతీయంచేసిన తిరువాత మోటారు రవాణా అధోగతి పాలైందన్నారు

అంతటితో సభ మధ్యాహ్నం వరకు వాయిదా పడింది.

స్టోక్సు కొత్తప్రతిపాదన

(1 వ పేజీ తరువాయి)

నిరాకరించారు వాటికి సమాధానంగా పరిషియా చేసిన ప్రతిపాదనల పైనే ప్రస్తుతం చర్చలు జరుగుతున్నవి పరిషియా ప్రతిపాదనలకు కేవటిలోగా సమాధానం ఇస్తానని స్టోక్సు చెప్పారు ఆయన క్రొత్త ప్రతిపాదన పర్షియాకు సమాధానం కాదచ్చు హారిమన్, స్టోక్సు, మొసాదిక్‌ల మధ్య తిరిగి సంభాషణలు జరిగే ఏర్పాట్లు ఏమీలేవు"

అంతకుముందు స్టోక్సు ప్రతిపాదనలను హారిమన్ ఆమోదించలేదంటూ పర్షియా చేసిన ప్రకటనను బ్రిటిష్ రాయబార కార్యాలయం ఖండించినది ఈ సందర్భంలో రాయబార కార్యాలయం ఇలా ప్రకటించినది – "హారిమన్ ప్రణాళిక ప్రాతిపదికగా రాయబారాలు కొనసాగించడానికి బ్రిటిష్ ప్రతినిధులు ఇక్కడికి వచ్చారు ఆ ప్రణాళికను డాక్టర్ మొసాదిక్ కూడా అంగీకరించారు"

వ్యవధి పొడిగించమని మొసాదిక్ అభ్యర్థన

బ్రిటిష్ ప్రతినిధులు చేసిన కొత్త ప్రతిపాదనపై పర్షియాప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి ఇచ్చిన వ్యవధిని పొడిగించమని డాక్టర్ మొసాదిక్ నేటిరాత్రి స్టోక్సును అభ్యర్థించారు

స్టోక్సు ఆఖరి ప్రతిపాదన చేరగానే పర్షియా మంత్రివర్గము, ప్రభుత్వసూచన సంఘము డాక్టర్ మొసాదిక్ గృహంలో సంయుక్త సమావేశం జరిపినవి వ్యవధి పొడిగించమని స్టోక్సును కోరడానికి ఆ సమావేశంలో నిర్ణయం జరిగినట్లు సమావేశానంతరం ప్రకటించారు కాని, ఎంతవ్యవధి కోరనున్నది వివరించడం జరుగలేదు

ప్రస్తుత పరిస్థితిపై డాక్టర్ మొసాదిక్ సమర్పించే నివేదిక పరిశీలించేనిమిత్తం పార్లమెంటు ఉభయసభలు రేపు సంయుక్త సమావేశం జరుపనున్నవి

ఈలోగా దక్షిణ పర్షియానుండి, అబదాన్ నుండి బ్రిటిషు పనివారిని పంపివేసే కార్యకలాపాలు కొనసాగుతున్నవి

"అమెరికా అధ్యక్షుని ప్రతినిధి ఎవరెల్ హారిమన్ డాక్టర్ మొసాదిక్‌కు ఒక లేఖ పంపారు ఆ లేఖలో "ఇంతవరకు జరిగిన రాయబారాలు సఫలం కాకపోవడం విచారకరంగా ఉన్న" దని ఆయన తెలియపరిచారు

మూసెరిగారా పరిష్కరించవలసిన అవశ్యకతపై తాను పలికిబుచ్చిన అభిప్రాయాలను శ్రద్ధతో పరిశీలించవలసినదని ఆయన పర్షియనులను అభ్యర్థించారు ఆ లేఖ పూర్తిపాఠం తుదిజాబ ప్రచురించడం జరిగినది

బ్రిటిష్ మంత్రివర్గ సమావేశం

లండన్, ఆగస్టు 21 మూసెరిగారా పరిష్కార ప్రయత్నంలో ఇరాన్‌లో జరుగుతున్న రాయబారాలలో ఏర్పడిన ప్రతిష్టంభన పరిశీలించే నిమిత్తం బ్రిటిష్ ప్రధాని క్లిమెంట్ ఆట్లీ నేటిరాత్రి మంత్రివర్గాన్ని సమావేశ పరిచారు ఈ సమావేశానికి ఆట్లీ అధ్యక్షత వహించారు

హెర్బర్ట్ మారిసన్ సెలవులో ఉన్న కారణంచేత విదేశాంగశాఖ నిర్వహిస్తున్న స్టేట్‌మంత్రి కెన్నెత్ యంగర్, ట్రెజరీ ఆర్థిక కార్యదర్శి డగ్లస్ కే ఈసమావేశానికి హాజరైనారు ఇరాన్ రాయబారాలు భగ్నమయ్యే సందర్భంలో లోగడ ఆట్లీ నిర్దేశించిన విధానాన్ని బ్రిటిష్ ప్రభుత్వం అనుసరించాలా అనే విషయంపై నిర్ణయం జరుగవలసి ఉన్నది పర్షియాలో రాయబారాలు భగ్నమైతే, పర్షియాలోని మూడు పరిశ్రమాగారాలను, అబదాన్‌లోని రిఫైనరీని బ్రిటిష్ తన ఆక్రమణలోనే ఉంచుకోవాలనీ, అవసరమైతే వాటి రక్షణకు సైనికులను నియమించాలనీ ఆట్లీ, లార్డ్ జోవిట్‌లు లోగడప్రకటించారు ఆపాడు పర్షియాలోని బ్రిటిష్ వారి రక్షణకు జరుపవలసిన చర్యలనుకూడా పునఃపరిశీలించవలసి ఉంటుంది

మదరాసు ధరలు

మదరాసు ఆగస్టు 22

బంగారు వెండి వేదమర్యాహ్నం 1 గంటకు సవరణ 1 కి ఎక్కువకొమ్మ వేల్పులాట్సులోపరరు 78 7 0 పెట్లాంగారు తులం 115 2 0 మూసంగారు 112 8 0 కిసువెండి తులం 100 8 (కేజీ) 192 0 0 వెండి తులం 1 8 2 0 0

పేరుశెనగ: (531 పౌ 1 కి ఎక్సుపోస్ గిడ్డంగుల పెమిక్ పేల్పులాట్సులో సరా) టన్ను 195 0 0

పేరుశెనగమూడ ఎక్సుపెల్లర్ నిలో 3% టాపరర్ (500 పౌ) టన్ను 378-380

కొబ్బరి మూడ (37% కొబ్బరిగల కత్తా) ఒకటి-

క్వీన్ (ఎమ్. ఎస్ బ్రాండ్) టన్ను 39 12 9

పామ్ కార్ బ్రాండ్ 39 10-9

ఆముదం

500 పౌండ్ల గల బారుకు ఒకటికి

"తిరువత్తూర్" టన్ను 435 0 0

వరసాదావేపేట" టన్ను 430 0-0

పందదార

స్టాక్ 102-0-1

మోతాదారి టన్ను 103 12-1

బొంబాయి వెండి బంగారు మార్కెటు

బొంబాయి, ఆగస్టు 21 నేటిమధ్యాహ్నం 2-0 గం॥ లకు బొంబాయి వెండి-బంగారు మార్కెటు ధరలు వెండి (100 తు) రు 189-0-0, బంగారం (తు 1 కి) రు 118-5-0, పారిక్ 18 రు 77-14-0

ఎం. డబ్ల్యు. ఎం. డీసెల్ ఇంజన్లు

(జర్మనీ తయారు)

5/6, 8/13, 45/72 హెచ్ పి

యాన్మార్ ఇంజన్లు

(జపానీస్ తయారు)

4, 6, 8, 10 హెచ్ పి

త్వరలో రాబోవు కన్‌సైన్‌మెంట్లలో నుండి సప్లయి చేయబడును

వివరములకు:

రాలిస్ ఇండియా లిమిటెడ్,

'రాలి హౌస్'

320 లింగిచెట్టివీధి, మద్రాసు 1

SUN LAMP INDUSTRIES

23, Anderson Street, Madras 1

Factory

27 Jones Street, Madras 1

విమాన ప్రయాణము

రేట్లు తగ్గింపబడినవి

బొంబాయి, కలకత్తాకు

★

సరుకులకు తక్కువ రేట్లు లభించును

డక్కన్ ఎయిర్‌వేస్ లిమిటెడ్

బుకింగు ఆఫీసు

కన్నెమెర హోటల్, మద్రాసు

ఫోన్: 8388

ఒక్క డోసు ఈ ప్రసిద్ధౌషధం

భోజనానంతరం వచ్చే బాధను వివారిస్తుంది

అజీర్తం మూలంగా కలిగే కడుపునొప్పి, భారం, వికారం, గుండెమండటం నివారిస్తున్నవి ఒక డోసు మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరులో వ్యక్తపరచండి అడగా 'అలెక్స్ పి మెక్లీన్' పేరుతో ఉన్న అసలైన మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరునే మీకు జాగ్రత్తగా తూచి కొనండి.

వ్యాపార వివరణకు వీలు ప్రకటించి:— జి యస్ హెచ్ పెరిసన్ సన్ అండ్ కోస్ (ఇండియా) లిమిటెడ్ మహాలక్ష్మి అంతిమవుకకు ఎదురుగా బ్రాంచ్ కోర్ కొంగారాలు 28.

ఆ ఆరోగ్యమైన యౌవన వికాసము మీ రెల్లప్పుడు కలిగియుండవచ్చు

క్రొత్త సువాసన గల శాంతి సబ్బు స్నానమును ఆనంద మయ మొనర్చి దర్శమును చల్లగాను తాజాగాను వుంచును

శాంతి కేవలం ఒక టాయిలెట్ సబ్బే కాదు ఎల్లప్పుడు నిలిచి యుండవలె నని మీరు యిష్టపడే ఆ ఆరోగ్యమైన యౌవన తనూ వికాసమును సమకూర్చును

స్వస్తిక్ వారి

శాంతి

టాయిలెట్ సబ్బు



స్వస్తిక్ వారిచే వారి సోప్ ఫ్యాక్టరీలో తయారుచేయబడినది ఏ షియాలో ఇటువంటి ఫ్యాక్టరీ యిది యొక్కటే

స్వస్తిక్‌వారి ప్రాదేశికంలో కొన్ని
మాయా బ్యూటీ సోప్
777 గుడల సబ్బు
స్వస్తిక్ సువాసన అమదము
స్వస్తిక్ కొనర అమదము
గోవాలిన బ్రాండ్ సవస్తిక

స్వస్తిక్ ఆయిల్ మిల్సు లిమిటెడ్, వాడాలా, బొంబాయి.

కొంగుకూడు నిలే.	మదరాసు	దేవాంగిరి
అర్కాట్ శ్రీనివాసారావురోడు	14 స్ట్రింగర్సు వీధి ప్రాడ్వే	కుండేపేట
మదురై	విశాఖపట్టణం	కొర్లాం
నెం 13 నార్టంత్రెస్ స్ట్రీట్	20/125 కాంప్బెల్ వీధి.	కర్నూలు రోడ్డు
హైదరాబాద్ (దక్కన్)		మెంగుళూరు
జి కె ఖాన్ & సారహ ఉస్మాని సుల్తాన్‌బజార్		20/165 విశేష కాంప్యారోడ్డు

బంగారం ఉచితం

మా అమెరికన్ మ్యాగోలు వ్యాప్తిచేయటానికి ఓ రైమండ్ కలర్ గారాలు కొత్త రకమైనవి ఒక పెద్దగొలుసు ఒక ఉంగరం పోగులు రెండు కొంటాయి పాకెట్ ప్రతిపెట్టగలరు వారుగు కులాల మ్యాగోలుగల కాంబినేషన్ ఉచితగా అవ్వడానికి నిశ్చయించుకున్నాము ఉచితపు మ్యాగోలకు కాంబినేషనుకు వేరే వ్రాయండి ఈ మంచి అవకాశం పోగొట్టుకోకుండులకు వెంటనే త్వరపడండి

IMPERIAL CORPORATION (A P M)
Halka No 22 Amritsar

For healthy Skin insist on

MARGO SOAP
THE GENUINE NEEM OIL SOAP
A Calchemico PRODUCT

మద్రాసు ఆఫీసు:
5/149, బ్రాడ్వే, జి టి మద్రాసు

అప్పులు

అతి సులభమైన వడ్డీలమీద
అప్పులు యేర్పాటు చేయబడును మీకు కావలసినవి తెలుపుతూ కాగితం యింగ్లీషులో వ్రాయండి Noble Bros
Post Box No 23, Baroda

శ్రీ అంబాశ్ లాడ్జి, 65-సి, ఉస్మాన్ రోడ్డు, త్యాగరాయ నగర్, మద్రాసు-17లో, (త్యాగరాయ నగరు బస్సు టర్మినస్సుకు, మాంబళం రైల్వే స్టేషనుకు దగ్గర) తప్పక వచ్చి బసచేయండి. విశ్రాంతులు పరిశీలనక్రింద అధునికమైన సౌకర్యములతో సుఖమైన కపతి ఛార్జీలు సరసము

వధువు కావలెను

ఆంధ్ర బ్రాహ్మణుడు, 23 సంవత్సరాలు, బిలువైన స్థిరచరాస్తి, B Sc. (Ag) వ్యవసాయ శాఖోద్యోగికి— 15-20 యీడులో రూపవతి విద్యావతి ఆంధ్ర బ్రాహ్మణ వధువు కావలెను గోత్రం, జాతకం లేక జన్మదినకాలం, ఫొటో సంపదలెను జాబు పంపు 5/1540 C/o "ఆంధ్ర పత్రిక" మద్రాసు

కావలెను

కోడుమూరు పంచాయతి బోర్డు
(కోడుమూరు, కర్నూలు జిల్లా)

ఈ పంచాయతీ బోర్డులో పని చేయుటకు ఒక సూపర్వైజర్ పనికి దరఖాస్తులు 31—8—51 తేదివరకు దిగువ సంతకము దారుచె తీసుకొనబడును నెలకు 19/-ల డియర్ నెస్ అలవెన్సుతో జీతము స్కేలు 30-1-50 ఇవ్వబడును అర్హత,ఎస్ ఎస్ ఎల్ సి

కే రామిరెడ్డి,
ప్రెసిడెంటు

వేలం నోటీసు

ఇందుమూలమున తెలియ పర చుచేనుపగా తీరాపగరం పెటిల్ మెంటులో (బెజవాడపద్దయున్న తాడేపల్లిపద్ద) యున్న జారింజతోట 1951 సంవత్సరములో ది 27-8 51 తారీఖున కవులంకుయిచ్చుటకుగాను తీర్మానించబడినది అతోటలోని చెట్ల వివరములు యీ దిగువ వుదహరించబడినవి ఆరోజున పెటిల్ మెంటు ఆఫీసువద్ద గుంటూరుజిల్లా పోలీసు సూపరింటెండెంటు దొరవారు వేలము జరుపుదురు
(1)జారింజచెట్లు 54 (2)జామచెట్టు 2 (3) కూమిడిచెట్లు 4 (4)ముపగచెట్టు 1 (5)కర్వేపాకుచెట్టు1 (6)చింతిచెట్లు 6 (7)తాటిచెట్లు43(8)తాటిబొందలు106 (9) పుంపుడుచెట్లు 4
కవులుకు తీసికొనువారందరు ఆరోజుకుహాజరై పాటపెట్టవలయును పాట దారులు వేలము పకుమందు రు 100-0-0 (నూరు రూపాయలు) డిపాజిట్ కట్టవలయును పాటలో గెలుపొందనివారికి డిపాజిట్ తిరుగ వాపసు చేయబడును

(Sd) కే దామోదరనాయరు,
జిల్లాపోలీసు సూపరింటెండెంటు
గుంటూరు

క్రీడారంగం

మద్రాసు ఫుట్‌బాల్ లీగ్

మద్రాసు, ఆగస్టు 22 బొబ్బిలి రాజా కీడ్లుకుగాను మొదటి డివిజన్ లీగ్ ఫుట్‌బాల్ పోటీలు నేడు ప్రారంభం అవుతున్నాయి. మొదటి రోజున వి అండ్ సి మిల్సు జట్టుకు, మూన్ లైట్ బదర్ వర్క్స్ జట్టుకు ఎం యు సి అట్టలంలో అటజరుగుతుంది ఈ టూర్నమెంటులో మద్రాసు నగరంలోగల ఫుట్‌బాల్ జట్టులన్నీ పాల్గొంటున్నవి

మద్రాసు టెన్నిస్ లీగ్

మద్రాసు, ఆగస్టు 22 మద్రాసు టెన్నిస్ లీగ్ పోటీలలో నిన్న సాయంకాలం అడయార్ టెన్నిస్ క్లబ్బువారు, దక్షిణ భారత అథిలెటిక్ అసోసియేషనుకు జరిగిన 4 ఆటలలోను అడయార్ క్లబ్బు అన్ని ఆటలను గెలుపొందింది

ఐ ఎ ఎఫ్ షీల్డు ఫుట్‌బాల్

కలకత్తా, ఆగస్టు 21 ఐ ఎఫ్ ఎ షీల్డు ఫుట్‌బాల్ టూర్నమెంటులో నేడు ఆర్యన్సుజట్టు జార్జిటెలిగ్రాఫ్స్ జట్టును ఓడించాడు రాజపుటానా ఫుట్‌బాల్ జట్టు, కాబర్టువాడ్సెస్ జట్టు చేతిలో ఓడిపోయింది

రేడియో

ఆగస్టు 24 శుక్రవారం

విజయవాడ

ఉ7 తెలుగున వార్త 7-15 మద్రాసు (వి) వరకు 7-30 మద్రాసు వరకు 8 ఆంగ్లమున వార్త.
మ:12-30మార్యమిక పాఠశాలా విద్యార్థులకు శ్రవ్యాలు ఆకాశవాణి సంగీతపాఠము 1 మద్రాసు (వి) వరకు 1-30 ఆంగ్లమునవార్త 1-40హిందీలో వార్త 1 50 తెలుగున వార్త 2 మద్రాసు (వి) వరకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు వరమవచికిత్స పిల్ల ప్రమాదము వైద్యపి ప్రవంగం హిందీపాఠము 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు కుటీర పరిశ్రమలు బట్టల అదకము ప్రవంగం ఎం తుప్పావతి పాటకర కన్న ఎంక మీరు చూపే పిచిమాంలో బ్రిక్ రాయాగ్రహణము ప్రవంగం
సాం 5-30 వెల్వారి పెదన్న బారవ్వరర 6 ఆంగ్లమున వార్త 6 10 సాంఘిక ప్రకటనలు బాలవరణము 6-20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6-30 గ్రామము కార్యక్రమం పంచ్చాతి ప్రగతి తుడిపియుము ప్రవంగం ఎం. ఎస్ ప్రకాశరావు బాంగోపాలం పాట విశేషాలు ప్రకటనలు ధరలు బాలవరణము 7 తెలుగున వార్త 7-15గ్రామము కార్యక్రమం బాందరికం రూపకం రచన శాస్త్ర 7-30 సంగీత కచేరి 7 45పంపదిత్ర పమిక తి క్యాము సుందర శర్మ 8 మంగళా జగన్నాథరావు వీణ గాత్రము తొస్పుశాగర సింహోదరం మృదంగం 9 ఆంగ్లవార్త 9-15 విత్రకాశి (వి) స్వప్న మందరి బాలరాజ లైలామజ్నూ విరోధ ప్రోహ 9-30 ముగింపు

మద్రాసు (ఎ)

ఉ: 7 స్వాగతము 7-30 సరస్వతీ శంకరశా 8 ఆంగ్లమున వార్త
మ: 12-30 మార్యమిక పాఠశాలా విద్యార్థులకుతమిళమున 1మహిళా మండలి(తమిళమున) 1-30ఆంగ్లమున వార్త 1-40హిందీలో వార్త 1 50 సితార సంగీతం(వి) అక్కిలియం నవజీవనం హనకి అంశా 2-10 (వి) వరకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4 30 పాశ్చాత్యసంగీతం (వి)
సాం 5-30 కారదా శంకర్ 6 ఆంగ్లమున వార్త 6-10 సాంఘిక ప్రకటనలు బాలవరణము 6 20 ఆర్ రాజగోపాలా 7 అక్కిలోకనుద్రహ్మణ్యం 7 30 లైలామజ్నూ (వి) 7-45 జంత్ర సమ్మేళనం 8 విజయవాడ వరకు 9 ఆంగ్లమున వార్త 9-15 అంగ్లమున ప్రవంగం 9 30 (వి) వరకు 10-30 ముగింపు

మద్రాసు (బి)

ఉ: 7 తెలుగున వార్త 7 15 ఉదయగానము (వి) జి ఎస్. గోపాలకృష్ణయ్యర్ చిత్తూర్ మధ్యాహ్నజపాలు 7 30 (ఎ) వరకు
మ: 12 కార్మికుల కార్యక్రమం 12-30 మార్యమిక పాఠశాలావిద్యార్థులకు శ్రవ్యాలు ఆకాశవాణి సంగీతపాఠము 1 తిరుమారిక (వి) 1 30 (ఎ) వరకు 1 40 వీణా సంగీతం (వి) వల్లకంటి పొన్నుదురై బాబర్ 1 50 తెలుగున వార్త 2 వయోలిన్ విలయ విద్వాంసుడు 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు ప్రవమచికిత్స పిల్ల ప్రమాదము వైద్యపి ప్రవంగం హిందీ పాఠము 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు కుటీర పరిశ్రమలు బట్టల అదకము ప్రవంగం ఎం తుప్పావతి పాట కర కన్న ఎంక మీరు చూపే పిచిమాంలో బ్రిక్ రాయాగ్రహణము ప్రవంగం
సాం 5-30 (ఎ) వరకు 6-20 పాయం సంగీతం (వి) 6-30 గ్రామము కార్యక్రమం పంచ్చాతి ప్రగతి తుడిపియుము ప్రవంగం ఎం ఎస్ ప్రకాశరావు బాంగోపాలం పాట విశేషాలు ప్రకటనలు ధరలు బాలవరణము 7 తెలుగున వార్త 7-15 గ్రామము కార్యక్రమం బాందరికం రూపకం రచన శాస్త్ర 7-30 కన్నడమున ప్రవంగం 7-45 (ఎ) వరకు 8 కృష్ణజపము సంగీత కచేరి కాంతి వం తరువిమండి 9 (ఎ) వరకు 10 కృష్ణలీలా కరంగమున క్రయాగ వరసంహారాత్మ 10 30 ముగింపు.

హైద్రాబాద్

ఉ: 7 తెలుగున వార్త 7-15 తెలుగు హిందీలో వేద కార్యక్రమ సమిక 7 20 వి కె రంగారావు 7-50 మూడ్ గీత సహిత్ ఉదిక 8 ఆంగమున వార్త 8 15 శ్యామ సంగీతం 8-30 తుమ్రీ మూడ్ అజీజ్ రహమాన 8-45 గీతి కజన్ కాంతారుజన
మ: 12-30 పిల్లగీత (వి) 1 సారంగి (వి) 1 30 ఆంగ్లమున వార్త 1-40 మురళి(వి) 1-50 తెలుగున వార్త
సాం 5 30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 ఆంగ్లమున వార్త 6-10 సాంఘిక ప్రకటనలు 6-20 శాస్త్రీయసంగీతం 6 45 గ్రామసీమ కృష్ణ పిల్ల కోలాటం పాట విశేషాలు మార్కెట్ ధరలు బాలవరణము 7 తెలుగున వార్త 7 15 గ్రామసీమ కార్యక్రమం శ్రీలపాట కస్తూరి రంగ రంగా గిరిధర నాటక కచన త్రిపురనేని గోపాల గీతాల పద్య దూపకము భాగవతమునుండి అనువరణ 8-15 ప్రవంగం 8-30 కృష్ణజపము హిందీ 9 ఆంగ్లమున వార్త 9-15 హిందీలో వార్త 9 30 కృష్ణలీల నాటక రచన బెంగాండ చంద్రమౌళీశ్వరశాస్త్రి 10-15 ముగింపు

కార్పొరేషన్ బాండ్

మద్రాసు ఆగస్టు 22: కేనాంపేట గోపాల నారాయణస్వామిచెట్టి పార్శ్వపద రేపు పాయంకాలం 5 గం 30 నిలకు కార్పొరేషన్ బాండ్ ఆర్థిక సమ్మేళనం ఉంటుంది

నాలుగుకాళ్ల కోడిపిల్ల

పెద్దపల్లి గ్రామంలో యీ 14 వ తేదీన ఒక కూలీయింట్లో కాలుగు కాళ్ళు ఫున్న కోడిపిల్ల పుట్టింది

కాంగ్రెస్‌నుండి వైదొలగడం మంచిదికాదని తనఅనుయాయులకు శ్రీరంగారెడ్డి ఉద్బోధ

హైదరాబాదు, ఆగస్టు 22 "మొన్న 19-వ తేదీనాడు మేడిచర్లలో కొండా వెంకటరంగారెడ్డి వర్గానికి చెందిన సుమారు 70 మంది కాంగ్రెసు వాదులు జరిపిన ఇష్టాగోష్ఠి సమావేశంలో ప్రతిపాదనకువచ్చిన "కాంగ్రెసును వదలి పెట్టండి" అనే తీర్మానం రంగారెడ్డిగారు తీవ్రంగా వ్యతిరేకించడం మూలానకొట్టిపారవేయబడింది

ఆయన వర్గంలో కొందరు కాంగ్రెసును వదలడానికి ఉత్సాహం చిపట్లూ, కాని, అటువంటి చర్య యేది తీసుకోవద్దని రెడ్డిగారు వారిని గట్టిగా హెచ్చరించిపట్లూ తెలిసింది ఎన్నికల్లో కాంగ్రెసు విజయాన్ని బలపరచవలసిందిగా ఆయన వారిని కోరారట కాంగ్రెసులో క్లిష్టపరిస్థితి దాపరించిన సమయంలో నెహ్రూగారిని బలపరచడానికి తాను చేయదగిందల్లా చేయవలసివస్తాడు

కాంగ్రెసులోనే ఇంకా కపాలీలేవదీయ వలెనన్న యత్నాన్ని కూడా సమావేశం వారు పాగనివ్వక తోసివేశారు

ఇటువంటి ప్రయత్నాలు పనికిరావంటూ, ఇట్టివర్గాల ప్రమేయానికి ఇది సమయం కాదనీ, అట్టి అభిప్రాయాలు పూర్తిగా వదలుకోవాలనీ, జాతీయుల విరుద్ధులతో వచ్చిన ఇటువంటి పంతు చిత్త దృష్టిని ఎంతత్వరగా వదలుకుంటే వ్యక్తులకూ కాంగ్రెసుకూ, దేశానికి కూడా అంతమంచిదనీ రంగారెడ్డిగారు పత్యులకు తెలియజేశారు

లంబాడీల కౌలు హక్కుల రక్షణ

మునగాల జమీందారు కేసులో సంస్థాన రెవెన్యూమంత్రి తీర్పు

హైదరాబాదు, ఆగస్టు 20: 35 సంవత్సరాలుగా మునగాల జమీందారుకు లంబాడీలకు పడుచుజరుగుతున్న వివాదం నేడు రెవెన్యూమంత్రి బి రామకృష్ణరావుగారు హైదరాబాదు వ్యవసాయ భూమికవులు చట్టాన్ని అనుసరించి రివిజన్ పిటిషన్‌పై ఇచ్చినతీర్పుతో పరిష్కృతమైంది పరిచ్ఛిన్న తీర్పు లంబాడీలకే అనుకూలంగావుంది సహబూబ్ తాలూకా తిరువూరు తండా భూములను తాము గడచిన 60,70 ఏండ్లుగా సాగుచేసుకొంటున్నామని అంతుచేత తమ కవులు హక్కులకు రక్షణ కల్పించ వలసిందనీ లంబాడీలు అభ్యర్థించారు పరిశీలనాన్ని రెవెన్యూ మంత్రిగారు మన్నించి, పరికి 260 ఎకరాల పెట్ట, 15 ఎకరాల మాగాణి భూములను యీయవలసివుంటుందని నిర్ణయించారు (స్వ వి)

చేతులారా భర్తనుచంపి చిచ్చుపెట్టిన స్త్రీ

సికింద్రాబాదు, ఆగస్టు 21: ఒక హిందూయువతి తనభర్తను చేతులారా చంపి, చిచ్చుపెట్టిన కేసును హైదరాబాదు సిటీ పోలీసు వారు రిజస్టరు చేశారు

మొన్న స్వాతంత్ర్య దినంనాడు, మహారాజగంజ్ పేటలో, బట్టీబాయి అనే ఒక 25 ఏండ్ల హిందూ యువతి 45 ఏండ్లవాడైన మంగి అనే పేరిట తన భర్తమీద అమాంతం విరుచుకుపడి గొడ్డలితో బాది చంపివేసింది అటుపిమ్మట ఆ కళేబరాన్ని కిరసనాయిలులో ముంచిన ఒక గుడ్డలోచుట్టి నిప్పంటించివేసింది

పోలీసువారు 17-వ తేదీనాడు ఆమెను అరెస్టుచేశారు ఆమెనుంచి వాఖ్యాలంకూడా తీసుకొన్నారు

సహకార పద్ధతిపై పరిశ్రమల నిర్వహణ

హైద్రాబాదు, ఆగస్టు 21 పౌరుకటి హైద్రాబాదు సైన్యంనుంచి తొలగింపబడిన సైనికులు తమ బ్రతుకు చెరువు మూసుకోకుండానై సహకారపద్ధతులమీద కొన్ని పరిశ్రమలు నడిపించడానికిగాను ఒక సంఘం స్థాపించారు 50 వేల రూ పెట్టుబడి కూడా సేకరించారు

హైదరాబాదు కార్మిక, పారిశ్రామిక మంత్రి బి బి రాజుగారు వారి కార్యాలయానికి వెళ్లి, ఏర్పాట్లన్నీ పరిశీలించి, ఆపుకరావాన కార్యక్రమంలో చేయతగిన పాయుం తాతప్పక తప్పక చేస్తామని హామీ యిచ్చివచ్చారు

వచ్చేవారం ఎక్కువ చక్కెర

హైదరాబాదు, ఆగస్టు 18 ఈ 19 తో ఆరంభమయ్యే వారంనుండి హైదరాబాదు సికింద్రాబాదు నగరాలలో రేషనింగ్ అమలులో వున్న ప్రాంతాలలో చక్కెర మనిషి 1 కి 4 ఛటాకుల చొప్పున యిస్తారు కుటుంబకార్డులకు యీ రేటుప్రకారం ఒక్కొక్కరి ఒకవారం రేషన్ యిస్తారు

కమ్యూనిస్టు చర్యల నిరోధంలో తోడ్పడే ప్రజలు పోలీసులు

హైదరాబాద్ బహుమానాలు

సికింద్రాబాదు, ఆగస్టు 21 కమ్యూనిస్టు నిరోధ్యోద్యమంలో పాటుపడుతున్న పోలీసు అధికారులకు బహుమానంగా ఇవ్వదలచిన పారితోషికాల గ్రాంటు మొత్తాన్ని హైదరాబాదు ప్రభుత్వంవారు ఇంకా 50 వేల రూపాయలు పెంచారు ఇందులో ఇక మీదట ఏటా లక్ష రూపాయలు ఖర్చు పెట్టదలచుకొన్నారన్నమాట

సంస్థానంలో కమ్యూనిస్టుల అనుపానులను గురించిన అమూల్య ప్రభుత్వానికి తెలియజేసేవారికి—పోలీసువారైనా, ప్రజలైనా సరే-ఈ మొత్తం నుంచి తగిన పారితోషికాలిస్తారు

జీపుకారుపై దుండగుల ముట్టడి

రూ 4300 రొక్కం అపహరణ

సికింద్రాబాదు, ఆగస్టు 21: గత వారం నల్గొండజిల్లాలో పట్టణీకరణ సందర్భంగా పర్యటన తలపెట్టిన వ్యవసాయశాఖ అసిస్టెంటు డైరెక్టరును, ఆక్కడ ప్రభుత్వోద్యోగస్థులనూ తీసుకొని వెళ్లుతున్న ప్రభుత్వం తాలూకు ఒక జీపుకారుపై ఒక కమ్యూనిస్టు దుండగులజట్టు ముట్టడి జరిపినట్లు ఇవాళ ఇక్కడి అధికార వర్గాలకు వర్తమానం వచ్చింది

ప్రాణనష్టం మేమీ జరగలేదనీ, అయితే కొందరికి గాయాలుమాత్రం తగిలాయనీ, దుండగులు రూ 4,300 రొక్కం అపహరించు కొని పారిపోయారనీ తెలుస్తున్నది

వ్యవసాయశాఖ ఉద్యోగులను తీసుకొని వెళ్లుతున్న ఇంకొక కారు ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు బస్సు మీదకూడా భీకరాం, కిష్టంపేటల మధ్య దుండగులు ముట్టడి గావించారట తుపాకులుకూడా పేల్చారట కాని, ఎవరికీ దెబ్బలుమాత్రం తగలలేదట

క్రింది కోర్టు తీర్పుపై సంస్థాన ప్రభుత్వ దరఖాస్తు

హైకోర్టు డివిజన్ బెంచి త్రోసివేత

హైదరాబాదు, ఆగస్టు 20: గ్రామసీమల్లో జరిగిన అనేకమైన దోపిడీలతో సంబంధం ఉన్నట్లు ఆరోపింపబడిన పాండ్యా, మరి 9 మంది మీద క్రిందికోర్టు యిచ్చిన తీర్పుపై సంస్థాన ప్రభుత్వం తరఫున దాఖలైన దరఖాస్తును హైకోర్టు డివిజన్ బెంచి నేడు త్రోసివేసింది రికార్డులో ముఖ్యాంశం ఏదీ పేర్కొనబడని కారణాన యిప్పుడు క్రిందికోర్టు తీర్పులో తాము విధంగాను తోక్కం కల్పించుకోవ పరం లేదని డివిజన్ బెంచి న్యాయమూర్తులు శ్రీ పత్ రావు, సూర్యనారాయణరావుగార్లు అన్నారు

పూర్వ తాలూక్దారు అప్పీలు

సికింద్రాబాదు, ఆగస్టు 20 నల్గొండకు పూర్వ తాలూక్దారు మెహబూబ్ హుస్సేన్ మరి నలుగురికి నల్గొండ ప్రత్యేక న్యాయమూర్తిగారు లోగడ విధించిన యావజ్జీవ శిక్షలపై ముద్దాయిలు చేసుకొన్న అప్పీలు విచారణలో వారి తరఫు న్యాయవాది (బ్రిటిష్ బారిస్టరు) బి కె ఎం మెక్నాగారు నేటితో తమ వాదనలను ముగించారు అప్పీలును హైకోర్టు డివిజన్ బెంచివారు విచారిస్తున్నారు కమ్యూనిస్టులని పొరుమాపి, పలువురు హిందువులను ముద్దాయిలు కాల్చి చంపినట్లుగా వారిపై ఫిర్యాదు చేయబడింది

హైదరాబాదు ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో ప్రవేశం

హైదరాబాదు, ఆగస్టు 14: మెట్రిక్యులేషన్ పరీక్షలో తప్పినప్పటికీ విద్యార్థినులకు హైదరాబాదు ప్రభుత్వఆయుర్వేద కళాశాలలో (హైదరాబాదు) ప్రవేశ మీయ వచ్చునని ప్రభుత్వం నిర్ణయించింది అక్కడి కళాశాలను వినియోగించ దలచినవారు తమ దివరకు ఏస్కూలులో పరీక్షకు హాజరై తప్పినదీ వివరాలను విద్యాశాఖ నుండి పొంది, అపనదుతోబాటు దరఖాస్తులను యీ 31 లోగా ప్రధానోపాధ్యాయునికి అందజేయాలి

హైదరాబాదు (ఉస్మాన్‌గంజ్) మార్కెటు ధరలు

(వస్తువారు గుబ్బా బాబ్బయ్య గారి వెంకటేశం)

హైదరాబాదు ఆగస్టు 22, బంగారం తులం 1 కి 133-0-0 , వెండి 100 తు 218 0 0
పల్లా ఒకటికి కనుపు 60-75 పెసలు 49 50 కందులు 50 52 మినుములు 70-73 అంకెలు 58- ఉలవలు 45 48 కందిపప్పు 71-73 కందిపప్పు విప్పు 68 0-0 పెసరపప్పు 80 82 మినపపప్పు 110-0-0 శెనగపప్పు 95-100 అరుదాలు 79-4-0 పంచదార 20 40 మిర్చి 110-155తులములు 53-51 రవియాలు 16శేర్ల తులాలు 26 28 అవాలు 12 14 ఉల్లిగడ్డ పల్లా 1 కి 30 43



వినోదా పిక్చర్స్, మద్రాస్ 17

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.